

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 25 జూలై 2026 | వెల : 4/-




## లద్దాఖ్, కశ్మీర్‌లో చైనా అక్రమ ప్రాజెక్టులపై భారత్ సీరియస్

- పాక్ సింధు జలాల ఒప్పందంపైనా కీలక ప్రకటన
- జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌లో చైనా ఆక్రమణలపై భారత్ ఆగ్రహం
- సరిహద్దుల్లో శాంతితోనే ద్వైపాక్షిక సంబంధాలు బలపడుతాయని ప్రకటన
- సింధు జలాల ఒప్పందం అమలుపైనా కీలక వ్యాఖ్యలు



## లీక్‌లకు చెక్ పెట్టే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- జైలు శిక్షలు, జరిమానాలు మరింత పెంపు!
- కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పేపర్ లీక్‌లపై చర్చ
- 2024 ప్రవేశ పరీక్షల అక్రమ పద్ధతుల నివారణ చట్టంలో కీలక సవరణలకు సిద్ధం
- దోషులకు కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధించే అవకాశాలు



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో?

- స్పష్టం చేసిన ప్రభుత్వ వర్గాలు!
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం
- నీట్ లీక్ వివాదంలో ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతున్న సీజేపీ
- నష్టపరిహారం, కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం

# రోడ్డు భద్రతకు ప్రత్యేక బ్యూరో

- ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షించేలా సంస్థాగత నిర్మాణం
- రెండు లేదా మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై సమీక్ష
- స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం
- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రవాణా వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసే ఈ బ్యూరోకు సంస్థాగత నిర్మాణం ఉండాలని సూచించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ఈ అంశంపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీల ఏర్పాటుపై ఈ సందర్భంగా అధికారులకు - మిగతా3లో




## యువత పోరాటాన్ని మలినం చేయొద్దు

- ఢిల్లీలో జరిగిన పరిణామాలు చూస్తే ఎవరూ చలించకుండా ఉండరు
- ఇందిరాపార్కు వద్ద బీఆర్‌ఎస్ నిరసన కార్యక్రమం
- ఢిల్లీ ఘటనలకు వ్యతిరేకంగా విద్యార్థులకు సంఘీభావంగా నిరసన
- విద్యార్థులకు సంఘీభావం తెలిపిన కేటీఆర్
- పీఎం మోదీకి భయపడి సీఎం రేవంత్ కొట్లాడటం లేదు

హైదరాబాద్

మోదీపై పోరాడుతుంటే ఇక్కడ చోటా భాయ్‌కు ఎందుకు కోపమని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారని వివరించారు. ఢిల్లీ జంతర్? మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారని అన్న ఆయన, విద్యార్థుల పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై లాఠీఛార్జ్‌కు నిరసనగా వారి - మిగతా3లో

# తెలంగాణపై ఎల్‌నినో పడగ



- 11,151 గ్రామాల్లో వర్షాల మాటే లేదు!
- 23 జిల్లాల్లో ఇంకా వర్షాభావమే
- 53 రోజుల వానాకాల సీజన్‌లో వర్షాలు కురిసింది 27 రోజులే
- ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 12,760 రెవెన్యూ గ్రామాలు ఉండగా, కేవలం 1,609 గ్రామాల్లో మాత్రమే వ్యవసాయ పనులు కొనసాగుతున్నాయి. ఏకంగా 11,151 గ్రామాల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. ఎల్?నినో ప్రభావంతో ఈ గ్రామాల్లో వర్షాల మాటే లేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,320 గ్రామాల్లో ఒక మోస్తరు, 7959 గ్రామాల్లో తీవ్రంగా, 892 గ్రామాల్లో అత్యంత తీవ్ర లోటు ఉంది. మొత్తంగా చూస్తే ప్రస్తుత వానాకాలం సీజన్?లో గురువారం వరకు 23 జిల్లాల్లో ఇంకా వర్షాభావమే ఉంది. మిగిలిన పది జిల్లాల్లోనూ సాధారణ వర్షపాతమే - మిగతా3లో



## విద్యార్థులను హెచ్చరించే ధైర్యమా?

- యూనివర్సిటీలపై రాహుల్ ఫైర్
- విద్యార్థులను హెచ్చరించడానికి విశ్వవిద్యాలయాలకు ఎంత ధైర్యమని రాహుల్ ప్రశ్న
- ఇది ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే ప్రయత్నమని వెల్లడి

# దూరంగా నిర్మిస్తే నిరుపయోగమే!




- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లను నివాస ప్రాంతాల్లోనే నిర్మించాలి
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఓఆర్ఆర్ లోపల నిరుయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి
- పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశం

హైదరాబాద్

క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలోని నివాస ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని చెప్పారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకుని ఆ శాఖలకు వేరే చోట భూ కేటాయింపులు చేయాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్థలాలు గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే - మిగతా3లో

## జంతర్ మంతర్‌లో అంటువ్యాధుల ముప్పు

- జులై 20 నిరసనకారులను గుర్తించే వేటలో పోలీసులు
- రంగంలోకి అదనపు బలగాలు
- హింసాకాండ ముందస్తు ప్రణాళికతో జరిగిందా, ఆకస్మికంగా చెలరేగిందా అని నిర్ధారించడానికి పోలీసు ప్రయత్నాలు
- అనుమానితుల కదలికలను గుర్తించేందుకు సన్నాహాలు
- రంగంలోకి అదనపు బలగాలు



## యాపల్‌లో పోచమ్మ తల్లి బోనాల జాతరకు ఏర్పాట్లు పూర్తి..



**మందమర్రి,జూలై24(సూర్యరేఖ)** పట్టణంలోని యాపల్ ప్రాంత గ్రామదేవత శ్రీపోచమ్మ తల్లి ఆలయంలో ఈనెల 26న నిర్వహించనున్న బోనాల మహోత్సవాలకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ఆదివారం ఉదయం10 గంటల నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల్లో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకోనున్నారు.ఈ మహోత్సవాలకు మాజీ విప్,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది.ఉత్సవాల విజయవంతానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొంది.ఆలయ కమిటీ చైర్మన్ పిండి సురేష్ మాట్లాడుతూ...యాపల్ ప్రాంత ప్రజలతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా హాజరై పోచమ్మ తల్లి దర్శనం చేసుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. భక్తుల సహకారంతో బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణలు,తాగునీరు, ప్రసాదాల పంపిణీ,ఇతర మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషాలక్ష్మి మదన్ లాల్



**కారేపల్లి,జూలై24(సూర్యరేఖ)**సింగరేణి మండలం కారేపల్లి టౌన్‌లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషాలక్ష్మిమ దన్ లాల్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బానోత్ మనీషాలక్ష్మిమదన్ లాల్ మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ సేవలు విశేషమని, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలిచారని కొనియాడారు .ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వ0కుడోత్ జగన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డొ0కెన రవీందర్ తాత ఎంకన్న,మాజీ సర్పంచ్‌లు బన్సీలాల్, మోహన్ సమ్మయ్య, గంగారబోయిన సత్యం, స్వామి,యుగంధర్,శ్రీకాంత్ ,ఉద్యమకా రుడు సోమందుల నాగరాజు,యువజన నాయకులు ఆదేర్ల నాగి గంగారబోయిన మురళి,సంపత్,వికాస్ సన్నీ తదితరులు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## నేడు కిస్మత్ పూర్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**బండ్లగూడ,జూలై 24(సూర్యరేఖ)** కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరాలో శనివారం అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. మధ్యాహ్నం 12:00 గంటల నుండి 12:30 గంటల వరకు ధాత్రి ఎన్‌క్లేవ్ శ్రీనివాసం ఎన్‌క్లేవ్,ఓంనగర్,ధాత్రి ఎన్‌క్లేవ్,ఆనంద్ నగర్,శ్రీనివాసం ఎన్‌క్లేవ్,అశోక్ విహార్,సైబర్ శాంతి, పలాసియో విల్లాస్,ఉదయం 11:00గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు,దుర్గాదేవి ఫీడర్ పరిధిలోని ప్రాంతాలైన డి.డి.కాలనీ,మిడ్‌సిటీకాల నీ, ఆదర్శ్నగర్ రోడ్ నెం. 9,10,అభూదయానగర్ కాలనీ, ఇందిర మ్మకాలనీ 60 చ.అ.,మంచన్‌పల్లి ఎన్‌క్లేవ్, వీరభ్రమేంద్రకాలనీ, సత్య ఎన్‌క్లేవ్,జాన్వి ఎన్‌క్లేవ్ మొదలైన వాటిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్,విద్వేష వ్యాఖ్యలను ఖండించిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్..

ఢిల్లీలో విద్యార్థులపై పోలీసు లాఠీచార్జ్‌ని తీవ్రంగా ఖండించిన కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామీయా.

కేంద్ర విద్యా మంత్రిని భర్తరఫ్ చేయాలి..

గాయపడిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్..



**హైదరాబాద్,జూలై24(సూర్యరేఖ)** ఇటీవల బీఆర్‌కే న్యూస్ డిబేట్‌లో విజయవిహారం, జై భారత్ నేత రమణమూర్తిపై జరిగిన దాడిని, అలాగే ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామీయా తీవ్రంగా ఖండించారు.శుక్రవారం జవహర్ నగర్ జీహెచ్ఎంసీ దేవేందర్‌నగర్‌లో కమిటీ కార్యదర్శి టి.కాలేషా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు,విద్యార్థినులు, మహిళా జర్నలిస్టుపై జరిగిన అనుచిత ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. పరీక్షల వ్యవహారంపై నిరసన తెలిపిన విద్యార్థులపై బలప్రయోగం చేయడం,రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించడం వంటి చర్యలు బాధాకరమని అన్నారు.కేంద్ర విద్యామంత్రిని వెంటనే భర్తరఫ్ చేసి, నిరసనలో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సైయద్ ముబషీర్, మహ్మద్ వాహేద్,మొయినుద్దీన్,జావేద్, సైయద్,షేక్ ముర్తుజా ,హైదర్, అజ్మతుల్ హైదర్, మౌలానా,ఆరీఫ్ సాబ్,మహ్మద్ ఆర్మన్,ఇమ్రాన్, సఫీ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేయాలి:

కేటీఆర్ ధర్నాకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ నుంచి భారీ ర్యాలీగా ఇందిరాపార్కుకు చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు.

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్..







**సికింద్రాబాద్,జూలై24(సూర్యరేఖ)** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఇందిరాపార్కు వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గౌతమ్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తన జన్మదినం అయినప్పటికీ విద్యార్థులు,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ముఖ్యమని భావించి ధర్నాలో పాల్గొన్న కేటీఆర్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే డైనమిక్ నాయకుడని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్,బైరు అనిల్,మర్రి శ్రీనివాస్,శంకర్,సూర్యప్రకాశ్, హబీబ్,ఎస్‌వీఆర్ వెంకట్,భారత్,కిషన్,వాసుదేవరావు,దత్తు,మల్లేశ్, రాజా, సుధాకర్, గణేశ్ నాయక్,లక్ష్మణ్ యాదవ్, విజయ్,శ్రీనివాస్ కపూర్,సురేష్, విఘ్నేష్,ఏపీ ప్రసాద్, సీదులు,లక్ష్మణ్ చారి,హనుమంత్,సూరి,సెల్ఫీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీరుకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం..

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ నేతృత్వంలో

డాక్టర్ ఏఎస్ రావునగర్‌లో భారీ నిరసన ర్యాలీ;

బీజేపీ నాయకుల అరెస్టులను ఖండించిన నేతలు.



**సికింద్రాబాద్,జూలై24(సూర్యరేఖ)** ఢిల్లీలోని ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నాయకులు చేపట్టిన నిరసనలకు వ్యతిరేకంగా,గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన బీజేపీ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం డాక్టర్ ఏఎస్ రావునగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు.ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ నేతృత్వంలో పిస్తాహౌస్ నుంచి రాధిక చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ మాట్లాడుతూ... పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై చర్చించకుండా ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ అల్లర్లకు పాల్పడుతోందని విమర్శించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం,జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.వి.ఎన్. రావు,డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యారెడ్డి,కాప్రా డివిజన్ అధ్యక్షుడు శాంతికుమార్,చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్,మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్,యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదరాల శరత్ చంద్ర,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏనుగు రాజురెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ సందీప్ చారి, ఏఎస్ రావునగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉమాశ్రీధర్,సీనియర్ నాయకులు రోహిన్ కుమార్,సోహన్ సింగ్,కణుకుల రజనీకాంత్ రెడ్డి,దొంతుల ప్రభాకర్‌తో పాటు వివిధ మోర్చాల ప్రతినిధులు,మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజికీ బాధ్యత వహిస్తూ మోడీ రాజీనామా చేయాలి..

బీజేపీ ప్రభుత్వం దేశాన్ని విద్య వ్యవస్థని భ్రష్టు పట్టిస్తుంది..
నీట్ పేపర్ లీకేజీ విద్యార్థులపై అమానుష దాడికీ వ్యతిరేకంగా
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా..
డిసిసీ చేర్మెన్ పుట్టి ఇద్దప్ప బాపంపల్లి మాజీ ఎంపీటీసీ శేఖర్





**దామరగిద్ద,జులై24(సూర్యరేఖ)** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు ధర్నాలు చేస్తుంటే వారిపై పోలీసులు చేసిన లాటిఛార్జిపై దామరగిద్ద అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు,ఎస్ఎఫ్ఐ ఫెడరేషన్ విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో మోడీ హటావో దేశ్ బచావో అనే నినాదంతో ధర్నా నిర్వహించారు.ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరప్ప మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలకు హద్దు లేకుండా పోతుంది,కావున విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందని ఆరోపించారు.ఇట్టి ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పోరాడుతాం.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ చేసిన బిజెపి పార్టీ మరియు ఆ పార్టీకి సంబంధించిన విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు శాంతియుతంగా దీక్షలు చేపడితే వారిని పిలిచి చర్చించడం పోయి వారిపై లాఠీలో పిడుగులు,భాస్పవాయులు జరిపించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇప్పటివరకు 12 మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందని,దీనికి కారణం బిజెపి ప్రభుత్వం కాదా. ఇలాంటి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలి..ఇలాంటి ప్రభుత్వం మాకు వద్దుగాక వద్దు అంటూ హోరెత్తిన నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు.అదేవిధంగా దామరగిద్ద తాండ సర్పంచ్ శరన్ నాయక్ మాట్లాడుతూ...మోడీ 12 ఏళ్లలో చేసిందేమీ లేదని ఇది చాలా సిగ్గుచేటని ఆరోపించారు.బిజెపి ప్రభుత్వానికి దేవుళ్ళ పేరు,గుడిల పేరు చెప్పుకొని లూటీ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం చేతగాని ప్రభుత్వంగా భావిస్తున్నాం..కావున విద్యార్థులు, యువతతో పెట్టుకోవద్దు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, అన్ని గ్రామాల సర్పంచులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల--హైదరాబాద్ నూతన జాతీయ రహదారి నిర్మాణానికి వినతి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి వినతి




**మంచిర్యాల,జూలై24(సూర్యరేఖ)** మంచిర్యాల--హైదరాబాద్ మధ్య నూతన జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.శుక్రవారం ఢిల్లీలో గడ్కరీని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ... ప్రస్తుతం మంచిర్యాల--హైదరాబాద్ మధ్య ఉన్న రాజీవ్ రహదారిపై వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని,తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు.ఈ నేపథ్యంలో మంచిర్యాల--కరీంనగర్--హైదరాబాద్ మధ్య కొత్త జాతీయ రహదారి నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే నాగపూర్--హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిని మంచిర్యాల మీదుగా నిర్మిస్తే, ప్రస్తుతం హైదరాబాద్ చేరుకోవడానికి పడుతున్న సుమారు ఐదు గంటల ప్రయాణ సమయం మూడు గంటలలోపే పూర్తయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.విద్య,వైద్యం, వ్యాపారాలు,ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది మంచిర్యాల నుంచి కరీంనగర్, హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్నారని,వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. కొత్త జాతీయ రహదారి నిర్మాణంతో సరుకు రవాణా వేగవంతం కావడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని పేర్కొంటూ, వెంటనే జాతీయ రహదారికి ఆమోదం తెలిపి నిర్మాణ పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కోరారు.

## దిన దిన అభివృద్ధి పథంలో గాదేపాడు గ్రామపంచాయతీ..

ప్రజల మన్ననలు పొందుతున్న..
సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్...






**కారేపల్లి,జూలై 24(సూర్యరేఖ)** మండల పరిధిలోని గాదెపాడు గ్రామపం చాయతీలో నల్లకుంట చెరువు కట్ట పైన రైతులు వెళ్లడానికి గత ఏడు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు.అట్టి విషయము తెలుసుకున్న సర్పంచ్ రంజిత్ కుమార్ రైతు కుటుంబంలో జన్మించిన వ్యక్తిగా,రైతు బాధలు తెలుసు కాబట్టి ప్రజలకు ఇచ్చిన ఈ పదవిని,వృధా చేయకుండా క్రమం తప్పకుండా ప్రతి ఒక్కటి నెరవేర్చుకుంటూ ప్రజల మన్ననలు పొందుతూ దిన దిన అభివృద్ధి కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటున్న సర్పంచ్ రంజిత్ కుమార్ కు గ్రామస్తులు బ్రహ్మాహారతులు పడుతున్నారు. నల్లకుంట చెరువు కట్ట వద్ద పెరిగినటువంటి ముళ్ళ పొదలని శుక్రవారం జెసిబి సహాయంతో ముళ్ళ పొదలని మొత్తం పీకించి రైతులకి దారి కట్టమీద వెళ్లడానికి ఏర్పాటు చేయడం జరిగింది. ముళ్లపోదలతో రైతులు నడవడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉందని,చెరువు కట్టమీద ముళ్ళ కంచలనే పొదలని పూర్తిగా మోదలతో సహా పీకించడం జరిగింది.ఈ గుంట పరిధిలో ఎర్రబోడు, మాణిక్యరం,గాదెపాడు,ముత్యాలగూడెం, కొమ్ముగూడెం గ్రామపంచాయతీ,ల పరిధిలోని రైతులు ఈ కట్టమీద నుంచే వారు మందు కట్టలు తీసుకుని పోవడం జరుగుతుంది.కావున దారి సరిగా లేదని భావించిన సర్పంచ్ రంజిత్ కుమార్ నాలుగు గ్రామ పంచాయతీల రైతులు పడే కష్టం చూసి రైతులు నడవడానికి దారి చేశారు.ఇంతటి ఆనందాన్ని రైతులందరూ సర్పంచ్ రంజిత్ కుమార్ కు అభినందలు తెలిపారు.

## పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా..

సాధన దివ్యాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం..



**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)** ఉప్పల్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాధన దివ్యాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అక్కడి వారికి భోజనాలు వడ్డించారు.అనంతరం కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కేటీఆర్ అందిస్తున్న నాయకత్వాన్ని కొనియాడుతూ ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## హైదరాబాద్‌లో కౌన్సిలర్ల శిక్షణ పూర్తి..








**బెల్లంపల్లి,జులై24(సూర్యరేఖ)** హైదరాబాద్‌లోని భారత ఇంజనీరిం గ్ సిబ్బంది శిక్షణ కళాశాలలో నిర్వహించిన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణలో వైస్ చైర్మన్ గారం శెట్టి సత్యనారాయణ 33వ వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ తో పాటు ,డికొండ పద్మ, వసంత,గాలి సుమలత, జంగం కల్పన,నిజాముద్దీన్,నిచ్చకోల వంశీ,ఇప్ప కుమార్, తిరుమల వాసు,కొక్కుల రామ్మూర్తి,బేతి శ్రావణ్, ఖలీల్ ,రాజ్‌కు మార్ పాల్గొన్నారు.శిక్షణ కార్యక్రమంలో పట్టణ పరిపాలన, మున్సిపల్ వ్యవహారాల నిర్వహణ,ప్రజా సేవల మెరుగుదల,అభివృద్ధి పనుల సమర్థవంతమైన అమలు,ప్రజా ప్రతినిధుల బాధ్యతలు,విధుల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.శిక్షణ అనంతరం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని కౌన్సిలర్లు తెలిపారు.

## సర్ ఎఫెక్ట్..తెలంగాణలో 24లక్షల ఓట్లు మాయం.!



**నారాయణపేట,జులై24(సూర్య రేఖ )** తెలంగాణలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో భాగంగా దాదాపు 24లక్షల ఓట్లు తొలగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో 3.38 కోట్ల ఓటర్లు ఉండగా 71.34 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తైంది. బీఎల్ఓల పరిశీలనలో 6.50లక్షల మంది మరణించిన ఓటర్లు,12 లక్షలకు పైగా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు,2.60లక్షల డూప్లికేట్ ఓటర్లు,78వేల మంది ఆచూకీ లేని ఓటర్లు గుర్తించబడ్డారు.వచ్చే నెల 3న ముసాయిదా ఓటరు జాబితా విడుదలయ్యే సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.


## రైతులు తక్కువ సాగునీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలి..

ఎల్ నినో ప్రభావం..




**దామరగిద్ద,జులై24(సూర్యరేఖ)** దామరగిద్ద మండలలో వేవసాయ విస్తరణ అధికారి ఏఈవో చందన దామరగిద్ద తండాలో రైతులతో సమావేశమై మాట్లాడుతూ...ఎల్ నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో పడలేదని, మునుముందుకూడా అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని,వేవసాయ బోర్ల కింద వారికీ బదులుగా అరుతడి పంటలైనటువంటి జొన్నలు సజ్జలు రాగులు వేరుశెనగ నువ్వులు సాగు చేసుకోవాలని సూచించడం జరిగింది రైతులు నష్టపోకుండా ఉండాలంటే తక్కువ సాగునీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శరణ్య నాయక్,రైతులు పాల్గొన్నారు

## గడప గడపకు కాంగ్రెస్ నేతల సర్ అవగాహన ప్రచారం..



**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప గడపకు వెళ్లి ఓటర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్ దరఖాస్తు ఫారాల ప్రాధాన్యాన్ని వివరిస్తూ,అర్హులైన ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయం చేశారు. ప్రజలు తమ ఓటరు వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని,అవసరమైన మార్పులు, చేర్పులు పూర్తి చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షురాలు జెమిలా బేగం,మాజీ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్ గౌడ్,డీసీసీ కార్యదర్శులు దంతూరి రాజు, కాయగూర బాలరాజ్,పర్వతాలు,సీనియర్ నాయకులు మెరుపుల బాలరాజ్,బెల్లం శ్రీను,టిల్లు ముదిరాజ్,నవీన్,విజయ్ రెడ్డి,జానీ భాయ్,ఇర్షత్ బాను, ఇంతియాజ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాకుల ఆలయ ఆవరణలో పారిశుధ్య,విద్యుత్ మరమ్మత్తు పనులను పరిశీలించిన

మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి..





**మరిపెడ,జూలై24(సూర్యరేఖ)**మరిపెడ పట్టణంలోని 10వ వార్డు పరిధిలోని మాకుల ఆలయ ఆవరణలో కొనసాగుతున్న పారిశుధ్య,విద్యుత్ మరమ్మత్తు పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యుత్ మరమ్మత్తు పనులను నాణ్యతతో,వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం పెద్దచెరువు కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు పనులను కూడా పరిశీలించి,వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య వాతావరణం కల్పించడం,విద్యుత్ సౌకర్యాలను సక్రమంగా నిర్వహించడం మున్సిపాలిటీ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్ మాలు,ఉపేందర్, బయ్య బిక్షం,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకోటమైసమ్మ దేవస్థానం వారి దసరా బహిరంగ వేలం..

గత ఏడాదితో పోలిస్తే రూ.2,20,500 ఆలయానికి అదనపు ఆదాయం..

**కారేపల్లి,జూలై24(సూర్యరేఖ)** సింగరేణి మండల కేంద్రంలో ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీకోటమైసమ్మ దేవస్థానం ఆలయంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వివిధ హక్కుల బహిరంగ వేలంపాటకు భక్తులు,వ్యాపారులు విశేష స్పందన లభించింది. పోటా పోటీగా సాగిన వేలంలో గత ఏడాదితో పోలిస్తే ఈసారి రూ.2,20,500 అదనపు ఆదాయం రావడం విశేషం..ఆలయంలో కొబ్బరికాయలు,పూజా సామాగ్రి విక్రయ హక్కులు రూ.5,01,000కు సూర్యాపేట జిల్లా నార్కట్‌పల్లి మండలానికి చెందిన దుద్దిమెట్ల వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. గత ఏడాది ఈ హక్కులు రూ.3,14,000కు వేలం కాగా,ఈసారి రూ.1,87,000 అధిక ఆదాయం వచ్చింది. లడ్డూ--పులిహోర విక్రయ హక్కులు నల్గొండ జిల్లాకు చెందిన నన్నబోయిన మల్లయ్య రూ.1,75,000కు కైవసం చేసుకున్నారు. గత సంవత్సరం ఇవి రూ.1,51,000కు వెళ్లగా, ఈసారి రూ.24,000 అదనపు ఆదాయం లభించింది. అలాగే కొబ్బరి చిప్పల హక్కులు గోపిశెట్టి త్రిమూర్తులు రూ.1,83,000కు దక్కించుకోగా,గత ఏడాదితో పోలిస్తే రూ.3,000 అదనపు ఆదాయం నమోదైంది. ఐస్‌క్రీమ్ విక్రయ హక్కులు ఉసిరికాయలపల్లికి చెందిన భాస్కరిణి లక్ష్మి రూ.43,000కు కైవసం చేసుకున్నారు. గత సంవత్సరం రూ.36,500కు విక్రయమైన ఈ హక్కులు ఈసారి రూ.7,500అధిక ధర పలికాయి. మొత్తంగా గత ఏడాది ఆలయ వేలంపాటల ద్వారా రూ.6,81,500 ఆదాయం రాగా,ఈసారి




రూ.9,02,000 ఆదాయం సమకూరింది. దీంతో దేవాదాయ శాఖకు రూ.2,20,500 అదనపు ఆదాయం లభించింది. అయితే పుట్నాలు,బొంగు పెల్లాలు మరమరాలు,మిఠాయిల విక్రయ లైసెన్స్ హక్కుల వేలం పాటను దేవాదాయశాఖ అధికారులు వాయిదా వేశారు. వాటి వేలంపాట తేదీని త్వరలో ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. ఈ వేలంపాట విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, పర్సా పట్టాభి రామారావు,ఖమ్మం డివిజన్ పర్యవేక్షులు ఆర్ సమత,ఆలయ కార్య నిర్వాణ అధికారి, కె వెంకటయ్య,ఆలయ ప్రధాన అర్చకులు, కొత్తలంక కైలాష్ శర్మ, భైరభట్ల సాయిరాం,జూనియర్ అసిస్టెంట్లు,పర్ససాయి,మూడు మోహన్, గణతి నారాయణరావు,ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు,నాయకులు,ఇస్లావత్ శంకర్ నాయక్,రేడ్డబోయిన జగ్గయ్య,భాస్కరిని ఉమా రాజు,ఉడుగుల వెంకటేశ్వర్లు,భూక్య మాన్సింగ్, మూడు దస్రు,మోరపాక వీరన్న, పాట లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు గ్రామ విద్యార్థిని తోకల శ్రీలాస్యకు అంతర్జాతీయ స్వర్ణ రికార్డుల పురస్కారం..










**మేడ్చల్,జూలై24(సూర్యరేఖ)** మేడ్చల్ మండలం పూడూర్--కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన విద్యార్థిని తోకల శ్రీలాస్య అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి సార్వత్రిక స్వర్ణ రికార్డుల సంస్థ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకుంది. మేడ్చల్ లోని నాగార్జున మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శ్రీలాస్య, ప్రముఖ నృత్యగురువు డాక్టర్ గల్వ యుగమణి ఆధ్వర్యం లోని నాట్య మయూరి కళాక్షేత్రంలో కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతోంది. ఆమె నృత్య ప్రతిభను గుర్తించిన సార్వత్రిక స్వర్ణ రికార్డుల సంస్థ ఈ అరుదైన గౌరవాన్ని ప్రదానం చేసింది. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ చైర్మన్ జునాపూడి రవివర్మ చేతుల మీదుగా విద్యార్థిని తోకల శ్రీలాస్యకు,ఆమె తల్లిదండ్రులు తోకల శ్రీనివాస్, ప్రశాంతి సమక్షం లో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గల్వ యుగమణి మాట్లాడుతూ.. .శ్రీలాస్య కృషి, అంకితభావం వల్లే ఈ అరుదైన గౌరవం దక్కిందని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమా న్యం,నాట్య మయూరి కళాక్షేత్రం సభ్యులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు విద్యార్థిని శ్రీలాస్యతో పాటు ఆమె తల్లిదండ్రులు,గురువు డాక్టర్ గల్వ యుగమణిని అభినందించారు. పూడూరు గ్రామానికి చెందిన విద్యార్థిని ఈ ఘనత సాధించడం గ్రామానికి, మేడ్చల్ ప్రాంతానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## పాలకుల వివక్షపై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి..

కూకట్ పల్లి మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య




**నాంపల్లి,హైదరాబాద్,జూలై24(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమంలో త్యాగాలకు సిద్ధపడి పోరాడిన జర్నలిస్టులు పాలకుల వివక్షకు, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లిలోని ఏఎస్ రాజునగర్ కమ్యూనిటీ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు సక్రమంగా ఇవ్వలేని దుస్థితి నెలకొందని,దీనిపై రోడ్లెక్కి ఆందోళన చేయాల్సి దౌర్భాగ్యమైన పరిస్థితి రావడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సహించరానిదని, పాలకుల నిర్లక్ష్యం,వివక్షపై రాబోయే రోజుల్లో పాత్రికేయుల పోరాటం తీవ్రతరం చేయాల్సి వస్తుందని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నదని,జర్నలిస్టులకున్న ఏకైక సదుపాయం అయిన రైల్వే చార్జీలో 50శాతం రాయితీని ఎత్తివేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై ఈనెల 27న "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేసి,రాబోయే రోజుల్లో సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి గానీ,ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధం కాదని,ఈ అపోహలతో జర్నలిస్టులు అయోమయంలో పడొద్దని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్,సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్,ఎర్ర యాకయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్,ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కూకట్ పల్లి కమిటీ ఎన్నిక..**

ఈ మహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య,ఉపాధ్యక్షుడిగా బొమ్మ గోపి,ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు,సంయుక్త కార్యదర్శిగా నాగార్జున,కోశాధికారిగా షబ్బీర్,కార్యవర్గ సభ్యులుగా నాగరాజు గౌడ్,సైదులు,శ్యాం సుందర్,జే.నవీన్,సుజాత,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు దిశానిర్దేశం..



ఎరువుల దుకాణాలపై అధికారుల తనిఖీలు..




**మందమర్రి,జూలై24(సూర్యరేఖ)** మండలంలోని అదిల్ పేట గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు,సహజ వ్యవసాయం ద్వారా నేల సారాన్ని కాపాడడంతో పాటు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించే అవకాశాలపై రైతులకు వివరించారు. అలాగే పంటల్లో చీడపీడల నివారణలో ప్రకృతి వ్యవసాయం పాత్రను వివరించారు.ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం,ఉష్ణోగ్రతల్లో సంభవించే మార్పులు వ్యవసాయ రంగంపై చూపే ప్రభావాన్ని వివరించిన అధికారులు,వాతావరణ పరిస్థితుల కు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని సూచించారు. కంది, మినుము, పెసర,నువ్వులు,జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ వర్షపాతం వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవడంతో పాటు రైతులు తమ ఆదాయాన్ని స్థిరంగా ఉంచుకోవచ్చని తెలిపారు. అనంతరం మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్లు,బిల్లు పుస్తకాలు,గోదాం నిల్వలను పరిశీలించి,ఎంఆర్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిరణ్మయి,ఏఈఓ రాజశేఖర్,కృషి సఖులు వసంత,లిఖితతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, రోగులకు పండ్ల పంపిణీ







**బెల్లంపల్లి,జులై24(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బెల్లంపల్లిలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నీట్ లీక్‌లపై ప్రశ్నిస్తే ఉరేనా..

విద్యార్థుల అణచివేతను ప్రతిబింబిస్తూ,పీడీఎస్‌యూ

ప్రశ్నించే గొంతుకలను ఉరివేస్తున్న బీజేపీ ప్రభుత్వం: పీడీఎస్‌యూ



**ఖమ్మం,జులై 24(సూర్యరేఖ)** నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ప్రశ్నిస్తున్న విద్యార్థుల గొంతుకలను అణచివేస్తూ,ప్రజాస్వామ్యాన్ని ఉక్కుపాదంతో తొక్కుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పీడీఎస్‌యూ ఖమ్మ జిల్లా సహాయకార్యదర్శి దేశ ప్రజలకు పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు,టియర్ గ్యాస్ ప్రయోగించడం,నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం పైన వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గవర్నమెంట్ కాలేజీ నుండి రింగ్ వరకు నిరసన తెలుపుతూ పీడీఎస్‌యూ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ తీస్తూ ప్రశ్నించే గొంతుకలను ఉరివేస్తున్న బీజేపీ ప్రభుత్వం అనే సందేశంతో,నీట్ పేపర్ లీకేజీల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ఉరిలో వేలాడుతున్నట్లుగా, అలాగే నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు జరుగుతున్న దృశ్యాలను ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించారు.ఈ నిరసన ద్వారా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కళ్లకు విద్యార్థుల ఆవేదన కనిపించేలా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి శశికిరణ్ మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నీట్ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీలు మూడుసార్లు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.ఈ ఘటనలకు బాధ్యులైన వారిలో బీజేపీతో సంబంధాలున్న వ్యక్తులు ఉన్నారనే ఆరోపణలు వచ్చినప్పటికీ, వారిని కాపాడేందుకే కేంద్ర ప్రభుత్వం అసలు దోషులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.అందుకే లీకేజీ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు విద్యార్థులపై లాఠీచార్జీలు,టియర్ గ్యాస్ దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా,శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులను కొందరు బీజేపీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో దేశద్రోహులు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఇది విద్యార్థి ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నమని విమర్శించారు.

**చైనా బిస్కెట్లు దేశద్రోహులు..**

అంటూ ముద్ర వేయడం వల్ల వాస్తవాలు మారవని నాయకులు పేర్కొన్నారు.బీజేపీ పార్టీ అంధభక్తులు విమర్శలను వినకుండా ప్రతి ప్రశ్నను దేశద్రోహంగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు .దేశభక్తి అంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం కాదని,ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బాధ్యతాయుతంగా నిలదీయడమే నిజమైన దేశభక్తి అని వారు పేర్కొన్నారు.నీట్ పేపర్ లీక్ వంటి ఘటనల్లో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నప్పుడు, బాధ్యులు ఎవరు.?ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏమి చేసింది.? భద్రతా వ్యవస్థలు ఎందుకు విఫలమయ్యాయి..?అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు .ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని "చైనా బిస్కెట్లు","దేశద్రోహులు"అంటూ ముద్ర వేయడం కంటే,ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని,వాస్తవాలను దేశ ప్రజల ముందు ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా,విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీలు,టియర్ గ్యాస్ దాడుల కారణంగా మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారం ప్రకటించాలని,తీవ్రంగా గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు కల్లూరు మండల నాయకులు రియాజ్,సంధ్య,మహేష్ సాయిచరణ్, ఉదయ్,అనంద్,జోషి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్త వహించాలి..

మున్సిపల్ చైర్మన్ దావా స్వాతి



**బెల్లంపల్లి,జూలై24(సూర్యరేఖ)**బెల్లంపల్లి ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ దావా స్వాతి శుక్రవారం ఆసుపత్రిలో పరామర్శించారు.అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని,వారికి అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు .ఘటనకు దారితీసిన పరిస్థితులపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని గురుకుల హాస్టల్ సిబ్బందికి సూచించారు. అనంతరం గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేపట్టారు.

## ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి..

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా








**బెల్లంపల్లి,జూలై24(సూర్యరేఖ)** ప్రజలకు చట్టబద్ధంగా,నిష్పాక్షికంగా న్యాయం చేయడమే ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మంచిర్యాల జోన్ పరిధిలోని తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీసీపీ ఎ.భాస్కర్,ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య స్వాగతం పలికారు.తనిఖీల సందర్భంగా సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు,పెండింగ్ ట్రయల్ కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించారు.ముఖ్యంగా పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని సూచించారు.సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని,భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను నిష్పాక్షికంగా విచారించాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసరంగా బలప్రయోగం చేయరాదని,శాంతిభద్రతల పరిరక్షణలో అవసరమైన మేరకే చట్టబద్ధమైన బలాన్ని వినియోగించాలని స్పష్టం చేశారు.రాత్రివేళల్లో ప్రివెంటివ్ పెట్రోలింగ్, వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్, సమాచార సాంకేతికత,ఆధునిక పోలీసింగ్‌పై అధికారులు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా,ఓర్పుతో వ్యవహరించి,చట్ట పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించాలని పేర్కొన్నారు.విధి నిర్వహణ లో ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రజలకు న్యాయం చేయడమే పోలీసుల ధ్యేయంగా ఉండాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పిడమర్తి రవి



**ఖమ్మం,జులై24(సూర్యరేఖ)** మీనాక్షి నటరాజన్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉద్యానవనములో మొక్కలు నాటి నటరాజన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పిడమర్తి రవి పాల్గొని ఇలానే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామన్ గౌడ్, నక్క మహేష్ దేవరకొండ నరేష్,ఎస్.కె రహీం మీసాల మహేష్,బానోత్ కృష్ణరాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం ..

కలెక్టర్ కుమార్ దీపక్







**నెన్నెల,జులై24(సూర్యరేఖ)** నెన్నెల జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. భూముల సర్వే,రీసర్వే ద్వారా హద్దులు స్పష్టమవడంతో పాటు భవిష్యత్తులో భూవివాదాలు తగ్గుతాయని అన్నారు. పట్టాలు,మోకా రికార్డులు, సర్వే నంబర్ల ఆధారంగా మ్యాపింగ్ నిర్వహించి ప్రభుత్వ భూములు,వ్యక్తిగత భూములను స్పష్టంగా గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నెన్నెల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ,సాదా బైనమా,భూభారతి,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారాన్ని సమీక్షించారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దాదాపు 90శాతం పూర్తయిందని,మిగిలిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న వెంకటాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత,విద్యార్థుల హాజరు, పరిశుభ్రతను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయుల హాజరు నమోదును పరిశీలించి గైర్హాజరైన ఉపాధ్యాయుడిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# నందిగామలో భూభారతి రీసర్వే గ్రామసభ..










భూసమస్యల పరిష్కారానికి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

మెదక్ ఆర్డీఓ రమాదేవి

**నిజాంపేట,జూలై24(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్ ఆధ్వర్యంలో భూభారతి భూముల రీసర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఆర్డీఓ రమాదేవి హాజరు కాగా,ఏడి కిషన్,సహాయ పర్యవేక్షకులు ఎండి అజీముద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమాదేవి మాట్లాడుతూ...భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసర్వే ప్రతి 30సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలం గాణలోని ప్రతి గ్రామంలో భూసర్వే నిర్వహించి డిజిటల్ తెలంగాణగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భూసమ స్యలు ఉన్న రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని,భూ భారతి రీసర్వే ద్వారా వాటికి పరిష్కారం లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎ అనంతరం గ్రామంలో ఎస్ఐఆర్ (సర్)ప్రక్రియను 100 శాతం పూర్తి చేసిన బీఎల్ఓలను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమ్యశ్రీ,ఆర్ఐ ప్రీతి,ఉప సర్పంచ్ అంజిరెడ్డి,గ్రామస్తులు,రైతులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..






చిరు వ్యాపారస్తులకు గొడుగుల పంపిణీ..

**నిజాంపేట,జూలై24(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ ఆవరణలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)50వ జన్మదిన వేడుకలను మండల టీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఢిల్లీ జంతర్ మంతర్ లో జరుగుతున్న సంఘటన నేపథ్యంలో జన్మదిన వేడుకలకు కేటీఆర్ దూరంగా ఉన్నారని తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్న ఘటనపై విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మంచి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆరేణుక ఎల్లమ్మ అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు. అనంతరం కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలో చిరు వ్యాపారులకు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సహకారంతో మండల టీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేశారు. వర్షాకాలంలో వ్యాపారులు ఇబ్బందులు పడకుండా వారికి ఉపయోగపడేలా ఈ గొడుగులను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిరు వ్యాపారుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రంజిత్ గౌడ్, యూత్ అధ్యక్షులు మావురం రాజు, మాజీ ఎంపీపీ బిజ్జా సంపత్,మాజీ ఎంపీటీసీలు బాల్రెడ్డి వెంకటస్వామి,మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్,అబ్దుల్ అజీజ్,లచ్చపేట రాములు గౌడ్, శ్రీకాంత్ గౌడ్,నాయినిలక్ష్మణ్,దుబ్బ రాజా గౌడ్,పంపరి నగేష్,శివకుమార్,ఫాజిల్, నాయిని వెంకటేశం,తిరుమలగౌడ్,కృష్ణగౌడ్,శ్రీనివాస్ గౌడ్,మంగ్యానాయక్, సుభాష్ నాయక్,బాజా తిరుమల్,సూర మల్లేశం,రాజుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా భీమారం మండలంలో పాఠశాలల బంద్..




**చెన్నూర్,జూలై24(సూర్యరేఖ)** నీట్ పేపర్ లీక్ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఎస్‌యూఐ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శుక్రవారం భీమారం మండల పరిధిలోని పలు పాఠశాలలను ఎన్ఎస్‌యూఐ నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తైనెని రవి,కొక్కుల నరేష్,ఆర్కాల రమేష్,సత్యనారాయణ, కొక్కుల మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు..





**మందమర్రి,జూలై24(సూర్యరేఖ)** భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో ఉన్న పంచముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని దేవుడిని ప్రార్థించారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అయ్యగారు కృష్ణమకాంతాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మనోవికాస్ హైస్కూల్‌లో విద్యార్థులకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేసి కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గం ,పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ,టిబీజీకేఎస్ యూనియన్ ప్రతినిధులు,వార్డు అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా కల్లూరులో పాఠశాలలు,దుకాణాలు,బంద్..


యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్



**ఖమ్మం,జులై24(సూర్యరేఖ)**కల్లూరు మెయిన్ సెంటర్ లోని దుకాణలను స్వచ్ఛందంగా బదుచేసి విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తూ,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎంఎస్ యుఐ)పిలుపు మేరకు శుక్రవారం కల్లూరు మండల పరిధిలోని కల్లూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలను బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పరిమి భరత్,సయ్యద్ బాజీ సోషల్ మీడియా,యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్రోజ్,దారా రాజీవ్,షేక్ సమీర్,భాగం బాబీ,షేక్ సైదులు,తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ,విద్యార్థుల హక్కులను కాపాడాలని,బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

## మేళ తాళాలతో బల్కంపేట ఎల్లమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన

జగదాంబ మహంకాళి ఆలయ ఛైర్మన్ ఆకుల చంద్ర శేఖర్ బృందం..



**నాంపల్లి, హైదరాబాద్, జూలై24(సూర్యరేఖ)** గోల్కొండ కోటపై కొలువు దీరిన శ్రీజగదాంబ మహంకాళి అమ్మ వారి ఆషాఢమాస బోనాలను పురస్కరించుకొని ఆధ్యాత్మిక శోభతో మహోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. జగదాంబ మహంకాళి ఆలయ ఛైర్మన్ ఆకుల చంద్ర శేఖర్ సతిజయ శేఖర్ సమేతంగా ట్రస్ట్ కమిటీ సభ్యులతో ఆలయ సంప్రదాయాలు ఉట్టిపడేలా మేళ తాళాలతో బయలెల్లి హైదరాబాద్లో ప్రసిద్ధ శ్రీబల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ ఆకుల చంద్రశేఖర్ మాట్లాడుతూ...ఆ జగన్మాత ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం,సుఖశాంతులు ప్రసాదించాలని కోరుకొంటూ ప్రార్థించామన్నారు .ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు డి.వివేక్,జి. భరత్,కె,గీత, భక్తురాలు ఎ.భాగ్యలత,తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..





## చిరు వ్యాపారస్తులకు గొడుగుల పంపిణీ..

**నిజాంపేట,జూలై24(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ ఆవరణలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)50వ జన్మదిన వేడుకలను మండల టీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఢిల్లీ జంతర్ మంతర్ లో జరుగుతున్న సంఘటన నేపథ్యంలో జన్మదిన వేడుకలకు కేటీఆర్ దూరంగా ఉన్నారని తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్న ఘటనపై విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మంచి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆరేణుక ఎల్లమ్మ అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు.అనంతరం కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలో చిరు వ్యాపారులకు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సహకారంతో మండల టీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేశారు. వర్షాకాలంలో వ్యాపారులు ఇబ్బందులు పడకుండా వారికి ఉపయోగపడేలా ఈ గొడుగులను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిరు వ్యాపారుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రంజిత్ గౌడ్, యూత్ అధ్యక్షులు మావురం రాజు, మాజీ ఎంపీపీ బిజ్జా సంపత్,మాజీ ఎంపిటీసీలు బాల్రెడ్డి వెంకటస్వామి,మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్,అబ్దుల్ అజీజ్,లచ్చపేట రాములు గౌడ్, శ్రీకాంత్ గౌడ్,నాయినిలక్ష్మణ్,దుబ్బ రాజా గౌడ్,పంపరి నగేష్,శివకుమార్,ఫాజిల్, నాయిని వెంకటేశం,తిరుమలగౌడ్,కృష్ణగౌడ్,శ్రీనివాస్ గౌడ్,మంగ్యానాయక్, సుభాష్ నాయక్,బాజా తిరుమల్,సూర మల్లేశం,రాజుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఇసుర్రాయి మైసమ్మ తొట్టెల ఊరేగింపుకు స్వాగతం పలకడానికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం..

కాంత అర్పణ్ కుమార్..



**నాంపల్లి,హైదరాబాద్,జూలై24(సూర్యరేఖ)** ఆషాఢమాస బోనాలను పురస్కరించుకొని గోల్కొండ జగదాంబికా ఆలయంలో తొలి పూజతో ఆషాఢ మాసం బోనాలు ప్రారంభం సందర్భంగా గోల్కొండ లంగర్ హౌస్ ప్రాంతంలో ఈనెల 26న ఆదివారం శ్రీఇసుర్రాయి మైసమ్మ తొట్టెల ఊరేగింపుకు స్వాగతం పలకడానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాంత అర్పణ్ కుమార్ బృందం ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వానించారు.ఈ సందర్భముగా కాంత అర్పణ్ కుమార్ మాట్లాడుతూ...పోతరాజుల నృత్యాలు,డప్పు చప్పుళ్లు,మహిళల బోనాలతో తొట్టెల ఊరేగింపు కోలాహలంగా సాగుతుందన్నారు. లంగర్హౌస్ నుండి గోల్కొండ కోట వరకు,అలాగే వివిధ ప్రాంతాల్లోని మైసమ్మ,పోచమ్మ ఆలయాల వరకు ఈ తొట్టెల ఊరేగింపును ఘనంగా నిర్వహిస్తారన్నారు.ఇలా తొట్టెలు సమర్పిస్తే సొంతింటి కల నెరవేరుతుందని,కుటుంబం సుభిక్షంగా ఉంటుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం అన్నారు.

## మాలల హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి..



**నిజాంపేట,జూలై24(సూర్యరేఖ)** మాలల హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని మాల సంఘ నాయకుడు దుబాసి సంజీవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం నిజాంపేట మండల కేంద్రంలో నియోజకవర్గ మాలల సమావేశానికి సంబంధించిన కరపత్రాలను మాల సోదరులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల 27న రామాయంపేట శారద ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే నియోజకవర్గ మాలల సమావేశానికి రామాయంపేట,నిజాంపేట, నార్సింగి,చేగుంట,శంకరంపేట మండలాల మాల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రోస్టర్ విధానం వల్ల మాల, మాల ఉపకులాల హక్కులు దెబ్బతింటున్నాయని,ఈ అంశంపై సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు.అనంతరం నిజాంపేట మండలంలోని కల్వకుంట,నార్లాపూర్, తిప్పనగుల్ల,నందిగామ, నిజాంపేట, చల్మెడ,నస్కల్,రాంపూర్ గ్రామాల్లో సమావేశ కరపత్రాలను మాల సంఘ ప్రతినిధులు, మాల బాంధవులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టంకరి లక్ష్మణ్,లక్ష్మినరసింహులు, రాగుల బాబు,నవీన్,చంద్రం,రంజిత్,మహేష్, బ్యాగరి చంద్రం,వార్డు సభ్యులు రాజేష్,బాల పోచయ్య, లచ్చయ్య,కుంచెన రాజు,స్వామి,నరేష్, లక్ష్మీనర్సు,వీరేష్,లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా భీమారం మండలంలో పాఠశాలల బంద్..




**చెన్నూర్,జూలై24(సూర్యరేఖ)** నీట్ పేపర్ లీక్ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఎస్‌యూఐ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శుక్రవారం భీమారం మండల పరిధిలోని పలు పాఠశాలలను ఎన్ఎస్‌యూఐ నాయకులు బంద్ చేయించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అన్నారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తైనేని రవి,కొక్కుల నరేష్,ఆర్కాల రమేష్,సత్యనారాయణ,కొక్కుల మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్‌ను భర్తరఫ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్




**బెల్లంపల్లి,జూలై24(సూర్యరేఖ)** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు శుక్రవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,ఎంసీపీఐ(యు)జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్,పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్,ఎస్ఎఫ్ఐ నాయకుడు అభిషేక్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...విద్యార్థి ఉద్యమాలపై దమనకాండను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులు,యువతపై లాఠీచార్జ్,బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.విద్యార్థులు,యువతపై జరిగిన చర్యలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని కోరారు. న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న విద్యార్థి ఉద్యమానికి సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంసీపీఐ(యు), ఏఐఎఫ్‌డీఎస్,పీడీఎస్‌యూ,ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్మెడలో గ్రామసభ..అభివృద్ధి పనులపై చర్చ



**నిజాంపేట,జూలై 24(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన చేపట్టవలసిన పనులు,ప్రాధాన్యత ఇవ్వాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల మహేందర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామల,పాలకవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ రహదారిపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన..

డాంబర్ రోడ్డు వేయాలని గ్రామస్థుల డిమాండ్..



**నిజాంపేట,జూలై 24(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి కంకర వేసి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు డాంబర్ రోడ్డు వేయలేదని నిరసిస్తూ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో రహదారిపై వరి నాట్లు వేసి వినూత్నంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామ రహదారికి డాంబర్ వేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు,స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో పాటు సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగానే రహదారిపై వరి నాట్లు వేసినట్లు తెలిపారు.ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే డాంబర్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో నిరాహార దీక్షలు సహా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూపాల్, స్వామి,సతీష్, లు పాల్గొన్నారు.

## వెంకటసాయినగర్ కాలనీ బాక్స్ కల్వర్ట్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)**రామంతపూర్ భగాయత్ పరిధిలోని వెంకటసాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన బాక్స్ కల్వర్ట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాలనీ నూతన కమిటీ సభ్యులు,గౌరవ సభ్యులు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...వెంకట సాయినగర్ కాలనీ అభివృద్ధికి తను పూర్తి సహకారం అందిస్తానని వారు అన్నారు.కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం,కొన్ని వీధుల్లో డ్రైనేజీ లైన్ల పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.కాలనీ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని,అవసరమైన నిధులను మంజూరు చేయించి అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు,ఎండి జాంగీర్, నాయకులు,డాక్టర్ బివి చారి,కాలనీ అధ్యక్షుడు ఎ.విజయేందర్ రెడ్డి,సర్వ సత్తయ్య యాదవ్,రమేష్ గౌడ్,ఎం.రవికుమార్, సంజీవ్,శివశంకర్ ,ఆర్.గోవింద్,జి.అశోక్,సిహెచ్. శ్రీనివాస్ గౌడ్,కే.నవీన్ కుమార్,భూపతి నరసింహ గౌడ్,విద్యాసాగర్,రామకృష్ణ,వి.శివకుమార్,ఎం. ఐలేష్ యాదవ్ ,బి.చలపతిరావు,బి.రాములుగౌడ్, ఎం.రమేష్ యాదవ్,రమేష్ శెట్టి,హరీష ,వేణుగోపాల్ రెడ్డి,సోమేష్,రాములు,స్వామి,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేటి రమేశ్ కుమార్తె అన్నప్రాశన వేడుకలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ)ఆలేటి రమేశ్ కుమార్తె చిన్నారి యశ్న అన్నప్రాశన మహోత్సవం శుక్రవారం కుషాయిగూడలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, ఆహ్వానితుల సమక్షంలో వైదిక మంత్రోచ్చారణల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ శుభకార్యానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిన్నారి యశ్నకు అన్నప్రాశనం నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం చిన్నారికి అక్షింతలు వేసి,ఆమె దీర్ఘాయుష్షుతో,ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,తల్లిదండ్రులకు ఆనందం కలిగిస్తూ కుటుంబానికి,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలేటి రమేశ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ,చిన్నారి జీవితంలో ఇది తొలి శుభకార్యమని,ఇలాంటి పవిత్రమైన వేడుకలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు.చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని శ్రీవెంకటేశ్వరస్వామిని ప్రార్థించారు.అన్నప్రాశన వేడుకలో దేవాలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.చిన్నారి యశ్నకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆశీర్వాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అతిథులకు తీర్థప్రసాదాలు, అన్నదాన విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు,సన్నిహితులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాకారం లక్ష్మణ్ సతీమణి శంకరమ్మ మృతికి నివాళి అర్పించిన రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బాకారం లక్ష్మణ్ సతీమణి బాకారం శంకరమ్మ అకాల మరణం పట్ల ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే ఆమె బాకారం లక్ష్మణ్ నివాసానికి వెళ్లి శంకరమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాకారం లక్ష్మణ్,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,శంకరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. బాకారం శంకరమ్మ కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలతో ఎంతో ఆప్యాయంగా మెలుగుతూ అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఆమె మరణం కుటుంబానికే కాకుండా కాంగ్రెస్ పార్టీకి,స్థానిక ప్రజలకు కూడా తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు,అభిమానులు శంకరమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

### ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ..







**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)50వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గగన్ పహాడ్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి,ఉద్యమకారుడు ఎర్రోళ్ల యాదయ్య ఆధ్వర్యంలో బుద్వేల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,బ్రెడ్లు,మిఠాయిలను పంపిణీ చేశారు.అనంతరం కేటీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్,రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. కేటీఆర్ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేటీఆర్ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు.ఐటీ,పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో తెలంగాణకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు.ఐటీ రంగంలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు.తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని,మళ్లీ ఆయన వస్తేనే రైతులకు స్వర్ణయుగం తిరిగి వస్తుందని స్పష్టం చేశారు.ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం శ్రమించే నాయకుడిగా,యువతకు స్ఫూర్తిగా,రైతులు, విద్యార్థులు,మహిళలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.కేటీఆర్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుదీర్ఘ ప్రజాసేవా అవకాశం కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సరికొండ దుర్గేష్,వీర్లపల్లి నవీన్ కుమార్,బండ్ల నరేందర్,గిరిబాబు,ప్రవీణ్,నాగేష్, యాదగిరి,రాజు,వెంకటేష్ గౌడ్,నిష్కల్ రెడ్డి, విజయ్,హనుమాన్ జీ,అకిరానందన్,సునీల్ గౌడ్,ఎల్లయ్య ,రాజిరెడ్డి,నీరజ్, సతీష్,అనుదీప్ రెడ్డి,నవదీప్,రవికిరణ్, బాలు,ప్రదీప్,ప్రవీణ్ రాజ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ..


### సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



**బెల్లంపల్లి,జులై24(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని 17వ వార్డు శంషీర్ నగర్, రవీంద్రనగర్ ప్రాంతాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల ఆర్థిక,సామాజిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రతి అర్హులు సద్వినియోగం చేసుకుని కుటుంబ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడంతో పాటు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.మహిళల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.చీరలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ,తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొద్దున తిరుపతి, మహిళా సంఘాల సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారికి వెండి గొడుగు సమర్పించిన ఏసీపీ విక్రమ్ దేవ్..





**నాంపల్లి,హైదరాబాద్, జూలై 24(సూర్యరేఖ)** గోల్కొండ కోటపై కొలువు దీరిన శ్రీజగ`దాంబ మహంకాళి అమ్మ వారికి ఓభక్తుడు వెండి గొడుగు సమ ర్పించినట్టుగా జగదాంబ మహంకాళి ఆలయ ఛైర్మన్ ఆకుల చంద్ర శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆలయ ఛైర్మన్ ఆకుల చంద్రశేఖర్ మాట్లాడుతూ...పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏసీపీ విక్రమ్ దేవ్ కుటుంబ సమేతంగా వచ్చి, అమ్మవారికి 200 గ్రాముల వెండి గొడుగును కానుకగా సమర్పించా రన్నారు.కార్యక్రమంలో భాగంగా ఆలయ ఈవో వసంత,చైర్మన్ ఆకుల చంద్రశేఖర్ లు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏసీపీ విక్రమ్ దేవ్ కుటుంభంను ఆలయ మర్యాదలతో శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎస్ఐఆర్ ఆన్‌లైన్ నమోదు 100శాతం పూర్తి చేసిన బీఎల్‌వోలకు సన్మానం..



**నిజాంపేట,జూలై24(సూర్యరేఖ)**మండలంలోని కల్వకుంట గ్రామంలో ఎస్ఐఆర్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను 100శాతం పూర్తి చేసిన సందర్భంగా బీఎల్‌వోలు మరియ బేగం,రజిత, పద్మలను గ్రామ సర్పంచ్ కొండల్‌రెడ్డి,ఉపసర్పంచ్ శ్యామల శివరాములు,వార్డు సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా రాజకీయ నాయకుడు అందే మాధవ్‌రెడ్డి ముగ్గురు బీఎల్‌వోలకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.అలాగే వనమహోత్సవం సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఎల్‌వోలు,రాజకీయ నాయకులు,గ్రామ పెద్దలు, యువత,పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్, పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

సూర్య
తెలుగు దినపత్రిక



# వాళ్లు సరిహద్దుల్లో..అందుకే మనం ప్రశాంతంగా..

సైనికుల త్యాగాలతోనే దేశభద్రత..

కార్గిల్ దివస్..భారత సైనికుల పోరాటానికి ప్రతీక..

2004లో అమర జవాన్ల స్మారకార్ధంగా మరిపెడలో 'కార్గిల్ స్తూపం'..

యువతలో దేశభక్తిని రగిలిస్తున్న గాదె రాంబాబు అలియాస్ కార్గిల్ రాంబాబు'..

సైనికుల త్యాగాలకు నివాళిగా రేపే మరిపెడలో కార్గిల్ విజయ్ దివస్..









**మరిపెడ,జూలై 24(సూర్యరేఖ)** మనం ఈ రోజు తింటున్నాం అంటే కారణం కర్షకుడు.ప్రశాంతంగా ఉంటున్నాం అంటే కారణం సైనికుడు..ఇద్దరు లేనిది మనం లేం..ఇందులో ఏమాత్రం సందేహం లేదు.ఈ రోజింత హ్యాపీగా. .చీకూచింతా లేకుండా..గుండెల మీద చేయి వేసుకుని ప్రశాంతంగా బతికేస్తున్నామంటే దానికి కారణం..కంటి మీద కునుకన్నదే లేకుండా. .రేయనక పగలనక,ఎండనక వాననక అవిశ్రాంతంగా దేశ సరిహద్దుల్లో పహారా కాస్తున్న సైనికులే.దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రువులతో పోరాడుతున్న ఆర్మీ జవానులు,ఆర్మీలో పోరాటం చేస్తే తమ ప్రాణాలు పోతాయని తెలుసు..తమ ప్రాణాలు పోతే కుటుంబం ఒంటరి అయిపోతుందని తెలుసు..కానీ తమ ప్రాణం కంటే తమ కుటుంబం కంటే దేశ రక్షణ లక్ష్యంగా భారత దేశ సరిహద్దుల్లో ఆర్మీ జవాన్లు ప్రాణాలర్పించి మరి దేశానికి రక్షణ కవచంలా నిలుస్తున్నారు. గాదె రాంబాబు.ప్రస్తుతం ఆయన హన్మకొండ కిషన్ పురలోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు.చిన్నప్పటి నుంచి దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్న గాదె రాంబాబు 2004లో అమర జవాన్ల స్మారకార్ధం మరిపెడలో కార్గిల్ స్తూపాన్ని నిర్మించారు.ఈ స్తూపాన్ని రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా పూర్తిగా గ్రానైట్ తో నిర్మించారు.7ఫిబ్రవరి2005న కార్గిల్ సోల్జర్స్ మెమోరియల్ సొసైటీని గాదె రాంబాబు ఏర్పాటు చేశారు.ప్రతి సంవత్సరం జూలై 26న మరిపెడలో గాదె రాంబాబు కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహిస్తూ యువతలో దేశభక్తిని రగిలిస్తూ,దేశభక్తి భావం పెంపొందించడం కోసం కార్యక్రమాలు చేపడుతున్నారు.

**వీర జవానులను స్మరిస్తూ..**

ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ను రాంబాబు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు.దాదాపు రూ. 40 వేల విలువ చేసే ప్రత్యేక రీతులను (పూల రింగ్ దండలను) విజయవాడ నుంచి తెప్పించి స్తూపాన్ని అందంగా పూలతో అలంకరించి వందలాది మంది విద్యార్థులు,స్థానికులతో కలిసి అమర జవాన్లకు ఘనంగా నివాళ్లు అర్పిస్తున్నారు.కార్గిల్ విజయ్ దివాస్ ను పురస్కరించుకుని వీర మరణం పొందిన సైనిక కుటుంబాలను ఆహ్వానించి ఘనంగా సన్మానిస్తున్నారు.మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమోంటోలు అందజేస్తున్నారు. .

**రాంబాబుకు ఆ ఆలోచన ఎక్కడి నుంచి వచ్చిందంటే...**

ఒక సందర్భంలో వరంగల్ వెళ్లడానికి మానుకోట రైల్వే స్టేషన్ లో రైలు కోసం ఎదురుచూస్తున్న సమయంలో మండుటెండలో యుద్ధ ట్యాంకర్లపై కూర్చొని వెళ్తున్న సైనికులను చూసి హృదయం చలించిపోయిందని రాంబాబు అన్నారు.అనుక్షణం ప్రాణాలను ఫణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్న సైనికులకు ఎదో ఒకటి చేయలనున్నా ఆ ఆలోచన నుంచి రూపుదిద్దుకున్నదే కార్గిల్ స్తూపం,అనుకున్నదే తడవుగా వ్యయప్రయాసలకోర్చి మరిపెడ ముఖ్య కూడలిలోని జాతీయ రహదారిపై వీరసైనికుల స్మారకార్థం కార్గిల్ స్తూపాన్ని నిర్మించినట్లు తెలిపారు.

**మరిపెడలోనే ఎందుకుంటే..**

1965లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన బానోతు లచ్చిరాంనాయక్ డోర్నకల్ మండలంలోని ఉయ్యాలవాడ. మన జిల్లా నుంచి దేశం కోసం ప్రాణాలర్పించిన మొదటి వ్యక్తి లచ్చిరాం నాయక్ ఆయన మా పక్క మండలానికి చెందిన వారే కావడంతో మరిపెడలో అయితేనే బాగుంటుందని అనుకున్నానని,వివిధ యుద్ధాల్లో ముష్కరమూకలతో జరిగిన పోరులో వర్ధన్నపేట మండలం కడారిగూడేనికి చెందిన పి.దేవేందర్ రెడ్డి,ఉర్సు కరీమాబాద్ కు చెందిన మాడిశెట్టి సతీష్, స్టేషన్ ఘనపూర్ మండలం మల్కాపూర్ కు చెందిన టి. చంద్రశేఖర్,చేర్యాల మండలం మద్రిముత్యాల గ్రామానికి చెందిన పిన్నింటి చంద్రారెడ్డి వీరమరణం పొందారు.ఈ ఐదుగురు అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారే కావడంతో వారి త్యాగాలను స్మరించుకోవాలనే ఉద్దేశ్యంతోనే స్తూపాన్ని మరిపెడలో నిర్మించడం జరిగిందని గాదె (కార్గిల్) రాంబాబు తెలిపారు.

**విద్యార్థులు,యువతలో దేశభక్తి జ్వాలలు రగిలించడమే లక్ష్యం..**
**గాదె రాంబాబు,కార్గిల్ సోల్జర్ మెమోరియల్ సొసైటీ చైర్మన్ మరిపెడ**

విద్యార్థులు,యువతలో దేశభక్తి భావం పెంపొందించడమే లక్ష్యంగా,దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వీర సైనికుల జ్ఞాపకాలను స్మరించుకోవడానికి ప్రతి ఏటా జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహిస్తున్నాం.రేపు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించే కార్గిల్ దివస్ లో మేధావులు,విద్యావంతులు, ప్రజాప్రతినిధులు,అధికారులు, యువకులు,విద్యార్థులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి. ఖమ్మం,వరంగల్ జాతీయ రహదారికి కార్గిల్ రహదారిగా నామకరణం చేయాలి.ఇలా చేయడం వల్ల దేశభక్తి పెరుగుతుంది.దీనికోసం ప్రజాప్రతినిధులు,అధికారులు చొరువ చూపాలి.కార్గిల్ అమరవీరులకు నివాళ్లు అర్పించేందుకు కార్గిల్ విజయ్ దివస్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాము లై విజయవంతం చేయాలని గాదె రాంబాబు అలియాస్ కార్గిల్ రాంబాబు కోరారు.

## "సర్"ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి..

**కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు**



**రామంతాపూర్,జూలై24(సూర్యరేఖ)** సర్ ప్రక్రియ సాఫీగా,వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రామంతపూర్ గాంధీనగర్ ఫంక్షన్ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు సందీప్,లూకాస్,సతిరెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,భాస్కర్, బుల్లెట్ అశోక్,అలీమ్ రత్నారెడ్డి,రాఘవేందర్,లక్ష్మా రెడ్డి,పూసా శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి,భాస్కర్,లూర్ధిరెడ్డి, రాజు,వినయ్,వినోద్,సంతు,రాజు, పాండు ,శ్రీనివాస్, మహేష్,రాము,బాలస్వామి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చిలుకానగర్ డివిజన్ పరిధిలో సర్ ప్రచార రథాన్ని ప్రారంభించిన డివిజన్ కో-ఆర్డినేటర్ జలీల్ పాషా






**చిలుకానగర్,జూలై24(సూర్యరేఖ)**ఉమ్మడి చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన సర్ ప్రచార రథాన్ని డివిజన్ కోఆర్డినేటర్ జలీల్ పాషా శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సర్ పై డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లోని ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను ప్రచార రథాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.డివిజన్ పరిధిలోని ప్రతి ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాన్ని బిఎల్ఓ లకు అందించాలని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణకు ఆగస్టు3వ తేదీ చివరి గడువుగా ఎన్నికల సంఘం నిర్ణయించిందని కాబట్టి ఆలోపు డివిజన్ పరిధిలోని ప్రజలందరూ తమ ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి బిఎల్ఓ లకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోహినుద్దీన్,బిసి సెల్ అధ్యక్షుడు దండుగుల శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్రిపోతుల చంద్రయ్య, రాధాకృష్,బీఎం కిరణ్,కూరెల్లి యాదగిరి,రాంచర్ల బలరాం,పల్నాటి రమేష్, మారపాక సాయిలు,సుదర్శన్,కనకరాజు, అంజత్,జహంగీర్, మరియు మహిళా నాయకురాలు షబానా,లావణ్య,పుష్ప,జ్యోతి, లక్ష్మి, జాకీర,తబస్సు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ అణచివేతకు నిరసన..

**బీఆర్ఎస్ ఆందోళనలో పాల్గొన్న బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**






**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)** ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అణచివేత ధోరణికి నిరసనగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం(బిఆర్ఎస్ వి)ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు(కేటీఆర్),ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు,విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...విద్యార్థుల గొంతును అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు."తరం మారుతుంది..స్వరం మారుతుంది.. మోడీ జాగ్రత్తగా ఉండాలి" అని వ్యాఖ్యానించారు. నేపాల్‌లో యువత ఐక్యంగా ఉద్యమిస్తే ప్రభుత్వం కూలిపోయిన విషయాన్ని గుర్తు చేశారు.ఈడీ,సీబీఐ భయంతో సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ప్రధాన మీడియా సంస్థలు ప్రసారం చేయలేదని,అయితే నేటి యువత సోషల్ మీడియాను వేదికగా చేసుకుని తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడుతోందని అన్నారు."నరేంద్రమోడీ అనవసరంగా గెంజ్ తరంతో పెట్టుకున్నారు"అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని,వారి గొంతును అణచివేసే చర్యలను వెంటనే విరమించుకోవాలని,విద్యార్థులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు, విద్యార్థి విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తోటి కార్మికుడి కుటుంబానికి యూనియన్ అండ..

ప్రియ శేఖర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎలక్ట్రిషన్,సానిటరీ ప్లంబర్ వర్కర్స్ యూనియన్..



**మరిపెడ,జూలై24 (సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా ఎలక్ట్రిషన్,సానిటరీ ప్లంబర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తోటి ఎలక్ట్రిషన్ ప్రియ శేఖర్ తండ్రి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ,వారి కుటుంబానికి యూనియన్ తరపున ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ... సభ్యుల సంక్షేమమే యూనియన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కష్టసమయంలో తోటి కార్మికులకు అండగా నిలవడం ప్రతి సభ్యుడి బాధ్యత అని తెలిపారు.మృతుడి కుటుంబానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఆకుల వేణు,గౌరవాధ్యక్షుడు అనుముల వీరాచారి,ఉపాధ్యక్షుడు మిట్టకోల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజేందర్,కోశాధికారి బేతమల్ల శ్యాంసుందర్,జాయింట్ సెక్రటరీ రెంటాల యాకయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధసిరి వెంకన్న,సభ్యులు నాగరాజు,శ్రీను, ఉప్పలయ్య, వీరేందర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్యతండా గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

సర్పంచ్ తేజావత్ నాగనాయక్



**మరిపెడ,జూలై24(సూర్యరేఖ)**ప్రజల సహాయ,సహకారాలతో వాల్యతండా గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ తేజావత్ నాగనాయక్ అన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగ నాయక్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే రాష్ట్ర సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందుకు అనుగుణంగా వాల్య తండా గ్రామంలో సీసీ రోడ్లు,పారిశుద్ధ్యం,తాగునీరు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.గ్రామాభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని,ప్రతి ఒక్కరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టాకిర్య నాయక్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,మాజీ ప్రజాప్రతినిధులు,యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ మండల్ డే సందర్భంగా జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ..



**మంచిర్యాల,జూలై24 (సూర్యరేఖ)**బీసీ మండల్ డే సందర్భంగా అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు.జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ సూచన మేరకు, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...ఆగస్టు7న బెంగళూరులో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ11వ మహాసభను విజయవంతం చేయడానికి బీసీ వర్గాలంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీసీల హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయం,ఐక్యత సాధనకు ఈ మహాసభ కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.అధిక సంఖ్యలో బీసీ నాయకులు, యువత,కార్యకర్తలు మహాసభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ల శ్రీనివాస్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నేరెళ్ల వెంకటేష్,రాజేశం,సలాం, కిరణ్,ఆనంద్, శివ,శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువు సుందరీకరణ పనులతో దెబ్బతిన్న ట్రంక్ లైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి:

సాయిజెన్ శేఖర్



**నాచారం,జూలై24(సూర్యరేఖ)** హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా మట్టి తరలిస్తున్న భారీ వాహనాలు, యంత్రాల నిరంతర రాకపోకల కారణంగా ఇందిరానగర్ చెరువు కట్టపై నిర్మించిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ (ట్రంక్ లైన్)కు చెందిన పలు మ్యాన్‌హోల్స్ దెబ్బతిని మూతలు కూలిపోయాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తెలిపారు.దీంతో మ్యాన్‌హోల్స్‌లో మట్టి,పూడిక పేరుకుపోయి డ్రైనేజీ నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే సాయిజెన్ శేఖర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.అనంతరం చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్న హైడ్రా అధికారులకు సమస్యను వివరించి,సంబంధిత కాంట్రాక్టర్‌ను సంఘటనా స్థలానికి రప్పించి దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌ను పరిశీలింపజేశారు.ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ...విరిగిపోయిన మ్యాన్‌హోల్ మూతలను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు మ్యాన్‌హోల్స్‌లో పేరుకుపోయిన మట్టి, పూడికను పూర్తిగా తొలగించి ట్రంక్ లైన్ ద్వారా డ్రైనేజీ వ్యవస్థ యథావిధిగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులు, కాంట్రాక్టర్‌ను కోరారు.దీనిపై స్పందించిన సంబంధిత కాంట్రాక్టర్, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టడంతో పాటు మ్యాన్‌హోల్స్‌లో పేరుకుపోయిన మట్టి, పూడికను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విట్టల్ యాదవ్,కట్ట బుచ్చన్నగౌడ్,చంద్రశేఖర్,గయాజ్ భాయ్,సజు భాయ్,అంజాద్ భాయ్,రఫీభాయ్,అయూబ్ భాయ్,జహీర్ భాయ్,జహంగీర్ భాయ్,అఫ్సర్ భాయ్,కరీమ్ భాయ్,ఇబ్రహీం భాయ్,అమీర్ భాయ్,నాగేశ్వరరావు,అమీర్ ఖాదర్,తులసీరామ్ నాయక్,శివరాత్రి నరసింహులు, షానవాజ్,యూసుఫ్ భాయ్, నర్సింహ,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకోవడానికి శని,ఆది వారాలలో ప్రత్యేక శిబిరాలు..

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,జూలై24(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో శని ఆది వారాలలో ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకోవడానికి,పూర్తి చేసి తిరిగి ఇవ్వడానికి శని, ఆదివారాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ ఎలక్ట్రోల్ ఆఫీసర్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నియోజకవర్గం పరిధిలో 6,35,283 మంది ఓటర్లుండగా ఇప్పటి వరకు 3,26,785 మంది ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుని (డిజిటలైజెడ్)ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు. అంటే నియోజకవర్గంలో 51.44శాతం పూర్తయిందన్నారు .ఇంకా 2,78,670మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు రావాల్సి ఉన్నాయన్నారు.29,828 మంది ఓటర్ల అడ్రస్ లు తెలియడం లేదన్నారు.

**ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..**

శని,ఆదివారాలలో అన్ని బస్తీలలో ఉన్న పోలింగ్ బూత్ ల వద్ద, బస్తీ ప్రధాన కూడళ్ల వద్ద,కాలనీలలో, కమ్యూనిటీ హాల్ లలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ శిబిరాలలో బీఎల్‌ఓలు, వివిధ విభాగాల సిబ్బంది అందుబాటులో ఉండి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుంటారన్నారు.ఈ రెండు రోజులలో ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి ఇవ్వాలన్నారు.ఆలస్యం చేస్తే ఓటు పోయే ప్రమాదం ఉందన్నారు.

**ఆగస్టు 3తర్వాత ఓటరుగా నమోదు కావాలంటే అడ్రస్ ప్రూఫ్ లాంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది..**

ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారాలను ఇచ్చినట్లయితే సులభంగా ఓటరు జాబితాలో పేరు నమోదు అవుతుందని నియోజకవర్గం ఎలక్ట్రోల్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆ తర్వాత పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్,వయస్సు ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు.అందుకే సులభంగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి త్వరగా తమ ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుని పూర్తి చేసి ఇవ్వాలని సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేయాలి..

విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ సింగరేణి మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం...

కొండబోయిన నాగేశ్వరరావు




**కారేపల్లి,జూలై24(సూర్యరేఖ)** విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తూ సీపీఎం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సింగరేణి మండల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్, నిరసన ప్రదర్శన శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ సింగరేణి మండల కార్యదర్శి వినయ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పృథ్వి మాట్లాడుతూ... నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాల కారణంగా మనస్థాపానికి గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నవీన్,వెంకీ, సీపీఎం,డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు, యువకు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం..

షాద్‌నగర్‌లో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం..

కాంగ్రెస్ హామీల అమలుపై విమర్శలు..

రైతులు,మహిళల సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని తోకల శ్రీనివాస్ రెడ్డి వెల్లడి





**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయి లో అమలు కాలేదని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.షాద్‌నగర్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యంగా రైతులు,మహిళలు ఆశించిన మేరకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందలేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.బహదూర్‌గూడ ప్రాంతంలో సుమారు 650 ఎకరాల భూసేకరణతో పాటు 350ఎకరాల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకునే చర్యల వల్ల రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.మహిళలకు సంబంధించి ఎన్నికల సమయంలో ప్రకటించిన మహాలక్ష్మి పథకం సహా పలు ఆర్థిక సహాయ హామీల అమలుపై ప్రజల్లో అనేక సందేహాలు,ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి మహిళకు హామీల ప్రకారం లబ్ధి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళల స్వయం ఉపాధి,ఉపాధి అవకాశాలు,భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.అలాగే ఎన్నికల హామీల అమలులో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు.అదేవిధంగా,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాల్లో దేశం అభివృద్ధి,సంక్షేమం ,మౌలిక సదుపాయాలు,డిజిటల్ సేవలు,విదేశాంగం,జాతీయ భద్రత తదితర రంగాల్లో విశేష పురోగతి సాధించిందని బీజేపీ విశ్వసిస్తోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,మోర్చా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి..

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు,పిడిఎస్యు జిల్లా నాయకుడు రాచకొండ

నీట్ వ్యవహారంపై ఎస్ఎఫ్ఐ,పిడిఎస్యు ఆధ్వర్యంలో బంద్,భారీ రాస్తారోకో..






**మరిపెడ,జూలై24(సూర్యరేఖ)** నీట్ పరీక్ష వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ,పిడిఎస్యు డిమాండ్ చేశాయి.సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బంద్ అనంతరం మరిపెడ మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు,పిడిఎస్యు జిల్లా నాయకుడు రాచకొండ ఉదయ్ మాట్లాడుతూ...నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు,పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని ఆరోపిస్తూ,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేసి,నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని కోరారు.విద్యార్థులపై లాఠీచార్జ్‌కు పాల్పడిన పోలీసులు,ఆర్ఎస్ఎస్,బజరంగ్ దళ్ కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు .అలాగే మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కార్యదర్శి పెద్దపులి బాసు,పిడిఎస్యు మండల నాయకులు రోహిత్, నందు,గణేష్,కిట్టు,ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్,శ్రీకాంత్,రమేష్, వంశీ, అనూష, శ్రీకన్య,శిరీష,స్వప్న,చంటి,నాగరాజు,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్‌లో ఘనంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాస గోరింటాకు మహోత్సవం..



**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ)** కాటేదాన్‌లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవారి కి గోరింటాకు (మెహందీ)సమర్పించే ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు లేత ఆకుపచ్చ రంగు చీరలు ధరించి,చేతులకు గోరింటాకు అలంకరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు.ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ...ఆషాఢ మాసంలో అమ్మవారికి గోరింటాకు సమర్పించడం సాంప్రదాయబద్ధమైన విశిష్ట ఆచారమని,ఈ పూజల్లో పాల్గొన్న మహిళలకు అమ్మవారి అనుగ్రహం ,కుటుంబాల్లో ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ అర్థం లక్ష్మయ్య గుప్తా,ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ సురేష్ గుప్తా,కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా,అదనపు కార్యదర్శి గుడిపల్లి శేఖర్ గుప్తాతో పాటు మహిళా భక్తులు బొగ్గారపు భారతమ్మ,సోమ నీరజ,అర్థం సంధ్యారాణి,బలుసా మౌనిక,రాణి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు 50వ జన్మదిన శుభాకాంక్షలు..50 మందికి ఉపాధి కల్పించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ సవాల్



**బెల్లంపల్లి,జులై24(సూర్యరేఖ)** హైదరాబాద్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు 50వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక సవాల్ విసిరారు.50వ జన్మదినాన్ని పురస్కరించుకుని కనీసం 50మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ. ..కేటీఆర్ పదేళ్లపాటు మంత్రిగా పలు బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు.50వ జన్మదినం సందర్భంగా 50మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం సమాజానికి అందించే గొప్ప కానుక అవుతుందని పేర్కొన్నారు.అదే విధంగా గతంలో గ్లోబరీనా సంస్థ, ప్రశ్నాపత్రాల లీకేజీల ఘటనల వల్ల పలువురు విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని,కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు.ఆ బాధిత విద్యార్థులు, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని కేటీఆర్‌ను కోరారు.

## టేకు చెట్ల నరికివేత...

ఆగని అక్రమ రవాణా

అక్రమార్కులపై ప్రభావం చూపని కేసులు

చిన్నచిన్న కేసులకు లెక్కచేయని అక్రమార్కులు





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,జులై24(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా,జన్నారం మండలం,ఇందన పెల్లి రేంజ్ పరిధిలో అక్రమ కలప,ఇసుక రవాణాను అడ్డుకోవడానికి అటవీశాఖ అధికారులు అహర్నిషలుగా ప్రయత్నాలు కొనసాగిస్తుంటే పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి అక్రమార్కులపై కేసులు పెట్టిన కేసులను లెక్కచేయకుండా అక్రమార్కులు మాత్రం కొత్త మార్గాన్ని ఎంచుకుంటున్నారు.పుష్పతరహాలో అక్రమ కలప రవాణా చేస్తూన్న ఓమినీ వ్యాన్ ను అటవీశాఖ అధికారులు రెండు రోజుల క్రితమే స్వాధీనం చేసుకున్నారు.ఇప్పుడు ఇందన్ పెల్లి సౌత్ బీట్ పరిధిలో నాలుగు టేకు చెట్లు అక్రమ నరికివేతకు గురైనట్లు శుక్రవారం ఇంధన్ పల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.వీటి విలువ సుమారు60 వేల వరకు ఉంటుందని,చెట్లు నరికిన వారి గురించి విచారిస్తున్నామని నరికివేతకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గిలక రాజు ఎన్నిక..

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలకు కృతజ్ఞతలు తెలిపిన గిలక రాజు



**రాజేంద్రనగర్,జూలై24(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ దేవరాజ్ భవన్‌లో గురువారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభలో గిలక రాజును జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గిలక రాజు మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలుతో పాటు జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని,సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు.అలాగే పార్టీ,సంఘం పట్ల విధేయుడిగా ఉంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.మహాసభలో పాల్గొన్న నాయకులు గిలక రాజుకు శుభాకాంక్షలు తెలియజేసి,ఆయన సేవలు సంఘ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.

## అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి..

మరిపెడ ఎంఈవో గాదె అనితాదేవి




**మరిపెడ,జూలై 24(సూర్యరేఖ)** వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థు లను గుర్తించి వారిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందిం చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో గాదె అనితాదేవి సూచించారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గురువారం మండల స్థాయి మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఆమె హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అనితాదేవి మాట్లాడుతూ... తెలుగు, ఇంగ్లిష్,గణిత సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన ద్వారా నైపుణ్యాలు,అభ్యసన సామర్థ్యాలు పెంపొందించి, తోటి విద్యార్థులతో సమానంగా ఉండేలా తీర్చిదిద్దడమే ఈ శిక్షణ లక్ష్యమని తెలిపారు.మండల రిసోర్స్ పర్సన్స్ జి.వెంకన్న, జి.మంగీలాల్, టి.శ్యాంబాబు,గుర్రం వెంకన్న,ఎన్.విశ్వనాథ్, ఎండీ ఇస్రత్ బేగం శిక్షణలో పలు అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించా రు.ఈ కార్యక్రమంలో సిఆర్ పిలు జానకిరాములు, రమేష్,దోమల సత్య శ్రీనివాస్,బంగారి,హుస్సేన్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన ఉప్పల్ బీజేపీ నేతలు





**ప్రధాని నివాసం ముట్టడిని ఖండిస్తూ ఉప్పల్‌లో డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం..**

**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు,జిల్లా పార్టీ సూచన మేరకు ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ...ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం దేశ భద్రత, దేశ ప్రతిష్ఠకు విఘాతం కలిగించే చర్య అని ఆరోపించారు.ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు.విద్యార్థుల పేరుతో జరుగుతున్న నిరసనలు విద్యార్థుల సంక్షేమం కోసం కాదని, దేశ అభివృద్ధిని అడ్డుకునేందుకు జరుగుతున్న రాజకీయ కుట్రలో భాగమని ఆయన ఆరోపించారు.భారతదేశ అభివృద్ధిని అడ్డుకోవడం, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే లక్ష్యంగా కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్,చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలవంత్ చారి, తీగ విట్టల్‌రావు ముదిరాజ్,నామ శ్రవణ్, నర్సిరెడ్డి,టి. శ్రీనివాస్ గౌడ్,చోలేటి బ్రహ్మచారి,మహిళా మోర్చా నాయకురాలు మద్దెల పద్మ,యువ మోర్చా అధ్యక్షుడు ఆడెపు రమేష్,దళిత మోర్చా అధ్యక్షుడు జయరాం,గిరిజన మోర్చా అధ్యక్షుడు రాజు నాయక్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అనంతు గురవయ్య, మామిళ్ల బాలరాజు ,వెంకట్,నరసింహ గౌడ్,నవత,నవీన్,మనోహర్,గుమ్మిడెల్లి శ్రీకర్, అభిరామ్ ,రామ్ నివాస్,రవితేజ,సుమంత్,అరుణ్, కిషన్ నాయక్, మమత, జ్యోతి, శారద,సౌజన్య,ప్రభ విజేత,గణేష్ యాదవ్,శ్రీనివాస్ నాయక్,స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా నాచారంలో బీజేపీ భారీ ఆందోళన

**ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**



**నాచారం,జూలై24(సూర్యరేఖ)** ఢిల్లీలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ,తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ మాట్లాడుతూ...దేశ రాజధాని ఢిల్లీలో రాహుల్ గాంధీ అవలంబిస్తున్న రాజకీయ వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ప్రజల అంచనాలను అందుకోలేకపోయిందని ఆయన అన్నారు.మాటలకే పరిమితమైన పాలనతో రాష్ట్ర ప్రజలు నిరాశకు గురయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనూ,రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు ,కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు.ప్రజల సమస్యలపై బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ప్రభాకర్ స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొరిగే కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్ రావు,జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,రావుల బాలకృష్ణగౌడ్,మహంకాళి లక్ష్మణ్,సోమశేఖర్ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రవీంద్రసాగర్, యోగేశ్వర్ రెడ్డి,జవాజీ శ్రీధర్ రెడ్డి,రాజిరెడ్డి,గంధమల్ల గోపి,నవీన్ గౌడ్, అభిషేక్ గౌడ్,బండారు వెంకట్రావు,జగదీష్,దేవేందర్ రెడ్డి, సంతోష్ గుప్తా,రఘుపతిగౌడ్,నాచారం డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, సబితాయాదవ్,పుణ్యవతి,శ్యామల,జ్యోతి, అనితతో పాటు బీజేపీ నాయకులు,వివిధ మోర్చాల అధ్యక్షులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న శ్రీవారాహి నవరాత్రి ఉత్సవాలు..

**అమ్మవారి కటాక్షం కోసం ప్రత్యేక హోమంలో పాల్గొన్న మేయర్,జిఎం దంపతులు**



**మంచిర్యాల,జూలై24(సూర్యరేఖ)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీగణపతి శివ మార్కండేయ దుర్గాదేవి ఆలయంలో వైభవంగా కొనసాగుతున్న శ్రీవారాహి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య విశేషంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక హోమం,పూర్ణాహుతి కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి.ఈ పవిత్ర కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్--సుజాత దంపతులు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ దంపతులతో కలిసి పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం హోమంలో పూర్ణాహుతి సమర్పించి,మంచిర్యాల ప్రజలందరూ సుఖశాంతులు,ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని, ప్రాంతం సుభిక్షంగా ఉండాలని భక్తిపూర్వకంగా ప్రార్థించారు. హోమం అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ మేయర్ దంపతులకు వేదాశీర్వచనం అందించి,తీర్థప్రసాదాలు,అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించారు.ఆలయ ప్రాంగణం భక్తుల గోవిందనామస్మరణలు, వేదఘోషలతో మార్మోగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు భక్తుల విశేష ఆదరణతో కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారాహి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## కాసింపూర్ తాండాలో బోరు పనులకు శ్రీకారం..



**నిజాంపేట,జూలై 24(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసింపూర్ తాండా గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొత్త బోరు తవ్వించే పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ లౌద్య రామచందర్ నాయక్ తెలిపారు .గ్రామంలోని దరావత్ తాండాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ బోరు ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. గ్రామ ప్రజలకు తగిన తాగునీటి సౌకర్యం కల్పించడమే గ్రామపంచాయతీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.బోరు ఏర్పాటు పూర్తయిన అనంతరం దరావత్ తాండా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామపంచాయతీ కట్టుబడి పనిచేస్తుందని సర్పంచ్ తెలిపారు.

## విద్యావ్యవస్థ బాగుపడాలని పోరాడితే తప్పేంటి..

**కార్వాన్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జి ఠాకూర్ జీవన్ సింగ్**



**నాంపల్లి,హైదరాబాద్,జూలై24(సూర్యరేఖ)**ఢిల్లీలో నీట్ అంశంపై ఆందోళనలు చేపట్టిన విద్యార్థులకు ఆందోళనలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు,వాటిపై జరుగుతున్న ఆందోళనలనకు మద్దత్తుగా భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కార్వాన్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జి ఠాకూర్ జీవన్ సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు,యువత భారీగా దేరారు.ఈ సందర్భంగా జీవన్ సింగ్ మాట్లాడుతూ...బీజేపీ కేంద్ర ప్రభుత్వం మీద పోరాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని, చూడటం ఇదేం విడ్డూరం అని ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆశ్చర్యపోతున్నారన్నారు. విద్యావ్యవస్థ బాగుపడాలని పోరాడితే తప్పేంటి అని ప్రశ్నించారు.కేంద్రంలో అధికారంలో ఎవరున్నా తప్పు జరిగితే ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ నేతలు అంబటి శ్రీనివాస్,ముత్యాల భాస్కర్,గున్నాల రంగారెడ్డి,జ్యోతి రాజ్,శివరాత్రి రాములు,దుర్గారాజ్,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాను సక్రమంగా సేకరిస్తున్న నాయకులు..





**శేరిలింగంపల్లి, జూలై24 (సూర్యరేఖ)** శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్ఎల్ఏ యువ డైనమిక్ లీడర్ రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు,శేరిలింగంపల్లి డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ ఎల్లేష్ ఆదేశాల మేరకు పాపిరెడ్డినగర్ లోని సీనియర్ బీజేపీ నాయకులైన టీ.నర్సింలు,వి.శ్రీనివాస్,విజయ లక్ష్మీ,అజయ్ కుమార్,బాలు,సుబ్బు, ఫిన్నీ బాబు, శ్యామ్ రాజు,మీనమ్మ,స్వప్న,రాజమణి., సుధా,ఎమ్ ఎస్ రావు,ల ఆధ్వర్యంలో బీఎల్ఏ.లు పాపిరెడ్డి నగర్,రాజీవ్ గృహకల్ప ,ఆరంభ టౌన్ షిప్ లోని బూత్ నెంబర్ లు181,182 ,170,172,176, 164,165 బూత్ నెంబర్ లలో ఇంటింటికి వెళ్లి సర్ ఓటర్ జాబితాను సక్రమంగా సేకరించారు.ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ...ఓటర్లు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని, ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తివివరాలను సక్రమంగా నమోదుచేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని ప్రజలకు అవగాహన కల్పించారు.

# అధికారులు సమన్వయంతో పని చేసి,రైతులకు పూర్తి మద్దతు అందించాలి..

సీస్ సంజయ్ జాజు

**కామారెడ్డి,జూలై24(సూర్యరేఖ)** శుక్రవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ఎన్ నినో నేపథ్యంలో పంటల పంటల వైవిధ్యీకరణ, సంక్షేమ వసతి గృహాలు,పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీపై వివిధ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,మార్కెట్ ధోరణులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణను అమలు చేయాలని సూచించారు.సుమారు30 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యామ్నయ పంటల ప్రణాళికలను జిల్లా,మండల,గ్రామ స్థాయిల వారీగా సిద్ధం చేయాలని ఆదేశించారు.గత కొన్ని రోజుల నుండి వాతావరణశాఖ ఇస్తున్న అంచనాలు నిజమవుతున్నాయని,ప్రస్తుత పరిస్థితులు మెరుగుపడే అవకాశాలు తక్కువగా ఉన్నందున అధికారులు ఆలస్యం చేయకుండా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రైతుల వద్దకు వెళ్లి వారి మనోభావాలను అర్థం చేసుకుని,అవగాహన కల్పించాలని సూచించారు.ఎంఎస్పి పై స్పష్టమైన అవగాహన కల్పించాలని,పంటల కనీస మద్దతు ధరపై ఎలాంటి సందేహాలు లేకుండా రైతులకు ధైర్యం కల్పించాలని తెలిపారు.దేశవ్యాప్తంగా దాదాపు20




పంటలకు ఎంఎస్పి అమలులో ఉందని, కేవలం వరి పంటకే ఎఎస్పీ ఉందని భావించడం సరికాదని స్పష్టం చేశారు.పత్తి సహా అనేక పంటలకు ఎంఎస్పీ రక్షణ ఉందని వివరించారు.మార్కెట్ ధర ఎంఎస్పి కంటే తగ్గితే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. రైతుల్లో అపోహలు తొలగించి,ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయ పంటలతో ఆదాయం తగ్గదని,ప్రత్యామ్నాయ పంటల సాగుకు వల్ల రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.

# బీజేపీ ప్రభుత్వ అసమర్థ పాలన..

మాలోత్ నౌసిలాల్ నాయక్

**కామారెడ్డి,జూలై24(సూర్యరేఖ)** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దేశ విద్యా వ్యవస్థ నిర్వహణలో జరిగిన వైఫల్యాలపై వచ్చిన తీవ్ర విమర్శల నేపథ్యంలో నీట్ పరీక్షల వివాదం లక్షలాది మంది విద్యార్థులను,వారి కుటుంబాలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని, యువత శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయగా, వారిపై పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, టియర్ గ్యాస్ రబ్బర్ బుల్లెట్ లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారుఈ చర్యలను ప్రశ్నించిన పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకోవడం కూడా ఆందోళనకర పరిమాణమని ఆరోపించారు.ఈ రకమైన బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా, నీట్ విద్యార్థులకు సంఘీభావంగా మాచారెడ్డి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని లేదా మంత్రివర్గంలో నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది,దేశ యువతకు నరేంద్రమోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నునావత్



గణేష్ నాయక్,యూత్ అధ్యక్షుడు రాజిరెడ్డి,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సంతోష్ రెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రు నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్ ఏఎంసి డైరెక్టర్ నారాగౌడ్,సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ రమేష్ రెడ్డి మాన్సింగ్ మల్లారెడ్డి రాజ్ కుమార్ సంతోష్ సీనియర్ నాయకులు అలీ,ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు దుంపటి రాజు,మండల అధ్యక్షులు బద్రి రామచంద్రం,సుఖపక చంద్రశీ,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి..

## విద్యార్థులపై దాడులను ఖండిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద భారీ నిరసన

విద్యార్థులపై దాడులను ఖండిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద భారీ నిరసన..

## పాల్గొన్నా కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ):** ఢిల్లీలో సీజేపీ నిరసన కార్యక్రమంలో గాయపడిన విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ,దేశంలో విద్యా రంగంపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ నిరసనలో మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు.ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ... శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు భంగం కలిగించే విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. ఢిల్లీలో గాయపడిన విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ,బీఆర్ఎస్వీ పూర్తి మద్దతుగా ఉంటాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని,పేపర్ లీకేజీ కారణంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం న్యాయం కోసం పోరాడే విద్యార్థులపై లాఠీలు జులిపించి అక్రమ కేసులు బనాయించడం అత్యంత దారుణమన్నారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు,విద్యార్థులు,నిరుద్యోగులు తదిరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మధుచారి,రాము యాదవ్,కొంపల్లి జగదీష్,కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను,రాఘవేందర్ యాదవ్,మైసీరెడ్డి,







భాస్కర్,ప్రదీప్,చిన్న, వెంకటరమణ, అనిల్,రిషి,నాని తదితరులతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ చేయూత..



**రాజేంద్రనగర్,జూలై24(సూర్యరేఖ)** పేద,మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వడం సంతోషకరమైన విషయమని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రాధమిక పాఠశాల,లకు స్ట్రీట్ కాజ్ అనే స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు రెండు వాటర్ ప్యూరిఫైర్లను బహుకరించారు.విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాస రావు,స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలో ఉంటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించడానికి స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరమైన విషయమన్నారు.భవిష్యత్తులో పాఠశాల విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని విజప్తి చేశారు.


## సర్ అవగాహన ఫ్లెక్సీల ధ్వంసంపై నాచారం పోలీసులకు బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్ ఫిర్యాదు..






**నాచారం,జూలై24(సూర్యరేఖ)** భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)కార్యక్రమంలో భాగంగా నాచారం హెచ్ఎం టీనగర్ డివిజన్‌లో ఓటర్లకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జోనల్ కమిషనర్ అనుమతితో పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తెలిపారు.అయితే,ఈ అవగాహన బ్యానర్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు.మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బ్యానర్లను చింపివేయడంతో పాటు,హబ్సిగూడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన 15ఐ15 అడుగుల రౌండ్ ఫ్లెక్సీని తొలగించి దొంగిలించారని పేర్కొన్నారు.ఈ ఘటనపై నాచారం పోలీస్ స్టేషన్‌లో సాయిజెన్ శేఖర్ ఫిర్యాదు చేశారు.బ్యానర్లను ధ్వంసం చేసి దొంగిలించిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,నాచారం ప్రాంతంలోని ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే చర్యలను అరికట్టాలని పోలీసులను కోరారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## పూరి జగన్నాథ్ రథయాత్ర సందర్భంగా అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్



**రాజేంద్రనగర్, జులై24 (సూర్యరేఖ)** పూరిజగ న్నాథ రథయాత్ర వంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో ఐక్యత,భక్తి భా వాన్ని పెంపొంది స్తాయ ని రాజేంద్రనగర్ ఎమ్మె ల్యే టీ.ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు.సమాజంలో సేవాభావాన్ని పెంపొం దించే అన్నదాన కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.పూరి జగన్నాథ్ రథయాత్రను పురస్కరించుకుని మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీజగన్నాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర ప్రజలందరూ సుఖశాం తులు,ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని స్వయంగా ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు నిర్వాహకులను అభినం దించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ, టీ.ప్రేమ్ గౌడ్,లక్ష్మారెడ్డి,సన్నావుల, రఘు,శేఖర్,జగదీష్, అనిల్,శివ, మధుకర్,ఆంజనేయులు,రాజు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి:

### మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్








**బెల్లంపల్లి,జూలై24(సూర్యరేఖ)**మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల వసతి గృహం,మైనారిటీ బాలికల వసతి గృహంలను సందర్శించారు.ఈ సందర్భంగా రెండు వసతి గృహాల్లోని వంటశాలలు, భోజనశాలలు,ఆహార నిల్వ గదులు,కూరగాయలు, బియ్యం,కిరాణా సామగ్రి, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు,పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం అందించాలని, వంటశాలలు, భోజనశాలలు, వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థినుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## ఢిల్లి ఆందోళనకు మద్దత్తుగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశాలలు మూయించిన కాంగ్రెస్ నేతలు..



**నాంపల్లి,హైదరాబాద్,జూలై24(సూర్యరేఖ)** ఖైరతాబాద్ డిస్ట్రిక్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వి.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టి.ప్రణీత్,ఇబ్రహీంబాగ్ డివిజన్ అధ్యక్షుడు బోగి సాయికిరణ్,ఇబ్రహీంబాగ్ డివిజన్ యూత్ కాంగ్రెస్ బృందం లంగర్ హౌస్, గోల్కొండ,ఇబ్రహీంబాగ్,ఇబ్రహీం బాగ్లోని పలు పాఠశాలలు,కళాశాలలను సందర్శించి ఢిల్లి ఆందోళనకు మద్దత్తుగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశాలలు మూయించారు.ఈ సందర్బంగా ఖైరతాబాద్ డిస్ట్రిక్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వి.లక్ష్మణ్ మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ పై జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల,వారి మద్దత్తు దారులైన ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తు,విద్యార్థులకు సంఘీభావంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సెలవులను పాటించాలని మేము విద్యా సంస్థలను అభ్యర్థించాము.ప్రభుత్వ సెలవు ప్రకటనను పాటించడం ద్వారా విద్యార్థుల సమస్యకు మద్దతు ఇవ్వాలని,వారి భద్రత, శ్రేయస్సును నిర్ధారించాలని మా బృందం పాఠశాల,కళాశాలల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేసిందన్నారు.పలు పాఠశాలలు,కళాశాలలు విన్నపాన్ని పరిగణంలోకి తీసుకోని సెలవు ప్రకటించాయని ఖైరతాబాద్ డీసీసీ కార్యదర్శి వి.లక్ష్మణ్ పేర్కొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ శాఖ



**కామారెడ్డి,జూలై24(సూర్యరేఖ)**రాఘవపూర్ గ్రామంలో ముకుందరెడ్డి ఆధ్వర్యంలో 4000ఈతమొక్కలు నాటడం జరిగింది.ఇందులో కామారెడ్డి సొసైటీ నెంబర్ 1గ్రూపు వారు 2000 చెట్లు,సొసైటీ నెంబర్ 2 గ్రూపు వారు 2000 చెట్లు నాటడం జరిగింది.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ...మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని,ఈత మొక్కలు తాటి మొక్కలు పర్యావరణానికి తోడ్పడడమే కాకుండా గీత కార్మికుల వృత్తికి జీవనోపాధి కూడా అందిస్తాయని ఆయన తెలిపారు అలాగే కామారెడ్డి ఏపీవో అన్నపూర్ణ మాట్లాడుతూ... ఒక్కొక్క మొక్కపరిరక్షణ కోసం ఐదు రూపాయలు కేటాయిస్తారు.అందరూ తమ వంతు బాధ్యతగా మొక్కల సంరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీల నరేష్,ట్రైనింగ్ ఏఈ ఏస్.అరుణ్ చంద్ర,ఎక్సైజ్ సీఐ,లు సంపత్ కృష్ణ,సుందల్ సింగ్,ఎస్సైలు విక్రమ్ కుమార్, శ్రీనివాస్,రచన, పంచాయతీ సెక్రెటరీ మాధవిలత,గౌడ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్,జీవన్ గౌడ్,చంద్ర గౌడ్,నారాగౌడ్,గోపిగౌడ్,శ్రీధర్ గౌడ్,రమేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాన్,ఫరీద్ కానిస్టేబుల్స్ మునావర్ గోరి, పవన్,బాబు,శరత్,దినేష్,అమృత్ రెడ్డి, రాజు,శంకర్,వందన,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ కానరాని విద్య సంస్థల బంద్..

### యదా విధిగా ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలల కొనసాగింపు..

### రేవంత్ సర్కార్ పై ఆరోపణలు..

**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో,జులై24(సూర్యరేఖ)**ఢిల్లీలో విద్యార్థి సంఘాలపై జరిగిన లాఠీ ఛార్జ్ ఘటనను నిరసిస్తూ శుక్రవారం విద్యార్థి సంఘాలు అన్ని పాఠశాలలు బందును ప్రకటించాయి.కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ,కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వివిధ పార్టీలు విద్యార్థి సంఘాలకు మద్దతును తెలుపుతూ ప్రాణాలకు లెక్కచేయకుండా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే..వారిపై మోడీ ప్రభుత్వం లాఠీ చార్జి జరపడం అది బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటుతనంగా భావిస్తూ శుక్రవారం విద్యార్థి సంఘాల బంధు ప్రకటించగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మాత్రం ఎక్కడ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బందు లేకుండా యధావిధిగా కొనసాగాయి.దేశ రాజధాని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ విద్యార్థి సంఘాలు ప్రాణాలు పణంగా పెట్టి కొట్లాడుతూ నిరసన తెలిపితే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎక్కడ కూడా బంద్ కు సహకరించకపోవడంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ లో కొంతమంది నాయకులు బిజెపి విసిరిన బాణముల ప్రవర్తిస్తున్నారని,ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జెండాలు చూపుతూ లోలోపట బిజెపికి తొత్తుగా మారారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్లనే తెలంగాణలో విద్యార్థి సంఘాల బందుకు కాంగ్రెస్ సహకరించలేదన్న ఆరోపణలకు తావు లేదు.

# మున్సిపాలిటీలో ప్రజలకు అవసరంలేని ఎజెండాలో చేర్చారు.

బిజెపి



**కామారెడ్డి,జూలై24(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపాలిటీలో ప్రజలకు అవసరం లేని అంశాలను ఏ జెండాలో చేర్చి బిల్లుల ద్వారా జోబులు నింపుకునేందుకు అవకాశం ఇవ్వమని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు హెచ్చరించారు.శుక్రవారం కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి పలు ఆరోపణలు చేశారు.13 కోట్ల బిల్లులపై అనుమానాలు ఉన్నాయి.వార్డులకు ఐదు లక్షల చొప్పున రెండు కోట్ల 45 లక్షల బిల్లులు పెట్టిన సమయంలోనే జేబులు నింపుకోవడానికి 13 కోట్ల బిల్లు పెట్టారని ఆరోపించారు.ఆ బిల్లులపై లెక్కలు అడిగితే కుంటి సాకులు చెబుతున్నారని విమర్శించారు.గతంలో జెసిబి కొనుగోలుకు తీర్మానం చేసినప్పటికీ మళ్లీ జెసిబి అద్దె కోసం 30లక్షలు,15 లక్షల 50 వేల బిల్లు పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.కొత్త జెసిపి 35 లక్షలకే వస్తుందని కానీ,దాని అద్దె 45 లక్షల బిల్లు ఏమిటి ఒక ఎజెండాను రెండుసార్లు రిజెక్ట్ చేసిన మూడోసారి అదే పెట్టడం సరికాదు అని అన్నారు.మున్సిపాలిటీలో చెత్త వాహనాలు 30ఉంటే డంపింగ్ యార్డ్ వద్దే 8 వాహనాలు ఉన్నాయని తెలిపారు వాటి రిపేర్ కోసం 9 కోట్ల 45 లక్షలకు అప్రూవల్ ఇచ్చిన ఇప్పటివరకు చేయలేదని,అయినా ఆ వాహనాలకు డీజిల్ వాడినట్లు బిల్లులు రాస్తున్నారని ఆరోపించారు. గతంలో కంటే డీజిల్ వాడకం పెరిగిందని,ఎక్కడ డీజిల్ తీస్తున్నారు.ఏ వాహనాలకు వాడుతున్నారు అడిగితే సమాధానం ఇవ్వడం లేదని తెలిపారు.గత ఐదు నెలలుగా ప్రజలకు అవసరమైన ఒక్క పని కూడా జరగలేదని భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు ఆరోపించారు ఆల్ పార్టీ మీటింగ్లో ప్రజలకు లబ్ధి చేకూరేలా ఎజెండా పెట్టాలని,అత్యవసర బిల్లులకు ఆమోదం తెలుపుతామని చెప్పామని,అయినా ప్రజా అవసరాలకు సంబంధంలేని బిల్లులను ఎజెండాలు చేర్చారని మండిపడ్డారు ఇది స్కూల్ కాదు ఇష్టం వచ్చిన ఎజెండాలు పెట్టడానికి,చైర్మన్ మేడం కాదు చైర్మన్ సార్ అంటారుఆయనే మున్సిపల్ లో ఉంటారా అని ప్రశ్నించారు.ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మొహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో నీట్ ప్రశ్నాపత్రం లీక్‌కు నిరసనగా కాంగ్రెస్ శాంతియుత ర్యాలీ..



**సికింద్రాబాద్,జూలై24(సూర్యరేఖ)**నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీల అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చిలకలగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో చిలకలగూడలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి శాంతియుత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ ఉపాధ్యక్షుడు ఉదయ్ భాస్కర్,వహీద్ ఖాన్,చక్రపాణి,శంకర్, నవీన్,సలీం,సాయియాదవ్,జగన్, సుభాన్,బబ్లూ తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు..

### క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ--కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

**మేడ్చల్,జూలై24(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్ బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో యంజాల్ లోని ప్రత్యక్ష పాల్టివ్ కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వారికి ధైర్యం చెప్పారు.అనంతరం తుడుం గణేష్ మాట్లాడుతూ...కేటీఆర్ ప్రజలకు చేరువైన నాయకుడిగా,తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా కొనియాడారు. ఐటీ రంగం అభివృద్ధి,పరిశ్రమల ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి,యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్



విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్,మాజీ సర్పంచ్ బాబు యాదవ్,మాజీ వార్డు సభ్యుడు శశికుమార్, నాగరాజు ముదిరాజ్,నరేష్ కుమార్,బాలేష్ యాదవ్,నరసింహతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713